RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | ఆదివారం | 16-03-2025

సంపుటి : 2 | సంచిక : 280 | పేజీలు : 8 | వెల రూ. :5/-



దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా

## త్వరలో ప్రయాణ ఆంక్షలు

సంచలన నిర్ణయాలకు తెరలేపిన డొనాల్డ్ ట్రంప్..

2 లో



## 15నెలల్లో రెండుసార్లు హాజరు

- 57లక్షల జీతం మాత్రం జమ
- కెసిఆర్ గైర్హా జరుపై రేవంత్ మండిపాటు
- సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచన
- రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బిఆర్ఎస్ వాకౌట్



15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్న ఏకైక ప్రతిపక్షనేత కెసిఆర్ అని సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు.

2 లో

## ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?

- కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేయడమే
- డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలేదు...
- కేసీఆర్ ఇట్లనే చేస్తే ప్రజలు గద్దె దింపేసిన సంగతి గుర్తుంచుకోండి
- 6 గ్యారంటీలపైన, ప్రజా సమస్యలపై చర్చించే దమ్ముందా?
- 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతున్నా పట్టింపులేదా?
- హైదరాబాద్ డ్రగ్స్ కు అడ్డాగా మారినా చర్యలేవి?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై డ్రామాలాడుతున్నయ్
- జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమే
- బీఆర్ఎస్ ను పెంచి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర
- ఆ రెండు పార్టీలే రహస్య భేటీలు జరుపుతున్నాయి
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....



తెలంగాణకు నిధులివ్వ డం లేదని కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ పై కేంద్రం గైడ్ లైన్స్ రూపొందించలేదని, ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని చెప్పారు. నిర్ణయమే తీసుకోనప్పుడు దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. తమిళనాడులో డీఎంకే, కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు.

2 లో

## శాసనమండలి ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన



- ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో క్వింటాల్ పసుపుకు రూ.15 వేల మద్దతు ధర చెల్లించాలని నిరసన.
- కేంద్రం పసుపు బోర్డు ప్రకటించింది కానీ, చట్టబద్ధత కల్పించలేదని విమర్శలు.

2 లో

## పసుపును ధరలు పెంచి రైతులను ఆదుకోండి



### కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,ప్రభాత సూర్యుడు: పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ

మిగతా 2లో



## భూమి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం

- బీఆర్ఎస్ కు గవర్నర్ పై గౌరవం వుండదు
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ప్రభాత సూర్యుడు: భారత రాజ్యాంగ స్ఫూర్తితోనే మనమా వ్యవస్థల ను నడుపుతున్నాం. 2022 బడ్జెట్ సమావేశాల్లో గత ప్రభుత్వం గవర్నర్ ప్రసంగం లేకుండానే సమావేశాలు నిర్వహించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం అయన శాసనస భలో మాట్లాడారు. మహిళా గవర్నర్ ను అవమా నించేలా వ్యవహరించారు. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత వ్యవస్థలను సంస్థలను గౌర వించుకుంటూ ముందుకు వెళుతున్నాం .సీనియ ర్లమని, పదేళ్లు మంత్రులుగా చేసినమని చెప్పుకునేవాళ్లు

మిగతా 2లో

## మురికి కాలువల్లోకి మిషన్ భగీరథ నీళ్లు

- లీకులు సరి చేయరు... మరమ్మతుల ఊసు లేదు
- సిబ్బంది నిర్లక్ష్యం అధికారుల పట్టింపు లేని తనం
- రోజు గంటల తరబడి వేల లీటర్లు నీరు వృధా
- నీటి వృధా అరికట్టకపోతే వేసవి కష్టాలు తప్పవు
- జిల్లా కేంద్రంలో ఎక్కడైనా ఇదే కథ



మంచి లక్ష్యంతో ప్రతిష్టత్మాకంగా మొదలైన మిషన్ భగీరథ ఇంటింటికి నల్లా నీరు పెద్దపల్లి జిల్లాతో పాటు పెద్దపల్లిలో నిర్వహణ లోపం, అసంపూర్తి పనులు, కాంట్రాక్టర్ల అవినీతి, అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యంతో ఇప్పటికి అబాసు పాలవుతూనే ఉన్నది. పెద్దపల్లి పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా, పర్యవేక్షణ అధికారం మున్సిపల్ కమిషనర్ అధీనం లో ఉన్నది. మున్సిపల్ లో 36 వార్డులు ఉండగా నీటి సరఫరా నీటి సరఫరాను ప్రతి వార్డులోని ఆయా గల్లీలకు రోజు వారి పద్ధతిలో వదులుతున్నారు.

5 లో

## బీజేపీ ఎమ్మెల్యేలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



- ఎమ్మెల్యేలకు కిషన్ రెడ్డి దిశానిర్దేశం
- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచన
- ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా సభలో మాట్లాడాలని సూచన

2 లో

## తమిళ భాషపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- తమిళం మధురమైన భాష అన్న కేంద్ర మంత్రి
- తమిళంతో పాటు ప్రతి భాషను ఆస్వాదిద్దామన్న కేంద్ర మంత్రి
- మన ప్రధాన మంత్రి అదే స్ఫూర్తితో పనిచేస్తున్నారని వెల్లడి



2 లో

# పసుపుధరలు పెంచి రైతులను ఆదుకోండి

మొదటిపేజీ తరువాయి

చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని వినతి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు ఖర్చు ఆధారంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్‌తో ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపును కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలో కోరారు. అంతకు ముందు కూడా కేంద్రమంత్రికి లేఖ రాసిన మంత్రి.. మార్చి నెలలో అధికమొత్తంలో పసుపు పంట మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో పసుపు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సీజన్ ప్రారంభం నుంచే సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్న పరిస్థితి. అంతేకాకుండా మార్కెట్ లో దోపిడీకి అంతే లేకుండా పోయింది. చాలా ఏళ్ల నుంచి పసుపు సాగు చేస్తున్నప్పటికీ ఇల్లాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని రైతులు వాపోతున్నారు. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతులు రోడ్డెక్కి ధర్నాలు కూడా చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని.. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# శాసనమండలి ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన

**హైదరాబాద్,ప్రభాత సూర్యుడు:** శాసన మండలి ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన చేపట్టారు. క్వింటాల్ పసుపునకు రూ. 15 వేల మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కవిత, మధుసూదనాచారీ తదితరులు కలిసి ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కేంద్రం పసుపు బోర్డు ప్రకటించింది కానీ చట్టబద్ధత లేదన్నారు. తక్షణమే పసుపు బోర్డుకు కేంద్రం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. పసుపునకు రూ. 9 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని ఆమె ఆరోపించారు. రైతు సంక్షేమం కోసం బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. శాసనమండలిలో కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్సీలు పదే పదే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. దీన్ని గుర్తించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు అడ్డుకునే ప్రయత్నం చేస్తే, ఛైర్మన్ న్యూసెన్స్ చేయవద్దని కామెంట్ చేయడం బాధాకరమన్నారు. ఛైర్మన్ చేసిన వ్యాఖ్యాలను రికార్డుల నుంచి తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. మండలిలో బీఆర్ఎస్ సభ్యులకు సముచిత స్థానం కల్పించడం లేదని ఆమె ఆరోపించారు. అసెంబ్లీలోనూ తమ సభ్యులను సస్పెండ్ చేయడం, మండలిలో తమ మీద అన్ పార్లమెంటరీ పదాలు వాడటం చూస్తుంటే ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహిస్తున్నట్లు స్పష్టమవుతుందని అన్నారు.




# బీజేపీ ఎమ్మెల్యేలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:** తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సమావేశమైన కేంద్ర మంత్రి, శాసనసభలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో, ఏడాదిన్నర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా సభలో మాట్లాడాలని సూచించారు. సభలో మాట్లాడేటప్పుడు భాష విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మాట్లాడాలనుకునే అంశాన్ని ముందుగానే నిర్ణయించుకోవాలని అన్నారు. ఎవరు ఏ అంశంపై మాట్లాడాలో ప్లాన్ చేసుకొని, అసెంబ్లీలో మాట్లాడే విధంగా సిద్ధం కావాలని సూచించారు.

# తమిళ భాషపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆసక్తికర వ్యాఖ్యలు

**స్టేట్ బ్యూరో, ప్రభాతసూర్యుడు:** కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు మధ్య జాతీయ విద్యావిధానం అమలు విషయంలో వివాదం నెలకొన్న సమయంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ఈరోజు తమిళనాడులోని శ్రీపెరంబుదూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, తమిళం మధురమైన భాష అని అన్నారు. తమిళం చాలా మధురమైన భాష, మనమంతా తమిళ సంస్కృతిని గౌరవిస్తున్నామని వ్యాఖ్యానించారు. దేశానికి, ఈ ప్రపంచానికి అందిన ఆస్తుల్లో తమిళం ఒకటి అన్నారు. అన్ని భారతీయ భాషలను ఆస్వాదిద్దామని ఆయన పిలుపునిచ్చారు. మన ప్రధాన మంత్రి అదే స్ఫూర్తితో పనిచేస్తున్నారన్నారు. ప్రతి భారతీయ భాషకు ప్రత్యేక స్థానం, గుర్తింపు ఉండేలా చూసుకోవాలని ఆయన అన్నారు. అదే సమయంలో మన మధ్య స్నేహాలు, సంబంధాలు దెబ్బతినకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. మొత్తంగా దేశాన్ని ఐక్యంగా, మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చుకోవడం, ప్రపంచం మన శక్తిని గుర్తించేలా చూసుకోవడం వంటి లక్ష్యాలను కలిగి ఉండాలని ఆయన అన్నారు.

# రైలులో గంజాయి రవాణా

**సికింద్రాబాద్, ప్రభాతసూర్యుడు:** అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు చేశారు రైల్వే పోలీసులు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి నుండి 28.50లక్షల విలువైన 57కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ లో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలులో ఒరిస్సా బర్హాంపుర నుండి మహారాష్ట్ర లోని దాదర్ కు కు తరలిస్తున్న ఒరిస్సా కు చెందిన సుశాంత్ కుమార్ స్వేన్, మహారాష్ట్రకు చెందిన కరణ్ ఇయప్పన్ శెట్టి పట్టుబడినట్లు జీఆర్పీ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు. ప్రధాన నిందితుడు ఒరిస్సా కు చెందిన జీవన్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాల కారణంగా అప్పుల పాలైన సుశాంత్, కారు డ్రైవింగ్ వలన వస్తున్న ఆదాయం సరిపోవడం లేదని అధిక సంపాదన కోసం పార్ట్ టైమ్ జాబ్ కోసం వెతుకుతున్న కరణ్ ల అవసరాలను ఆసరాగా చేసుకొని వారికి అధిక ఆదాయం సమకూరుస్తానని ఆశ చూపి బరంపురకు పిలిపించుకున్నాడు. అక్కడ గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో అమ్మడం ద్వారా ముగ్గురం సమానంగా పంచుకుందామని ఒప్పందం చేసుకున్నారు. గంజాయి బ్యాగ్ లను తమ సీట్ల కింద పెట్టుకొని పెట్టుకొని నిద్ర పొగా మధ్యలోనే జీవన్ అదృశ్యమయ్యాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కి చేరుకున్న కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్ లో వీరు తమకు పట్టుబడ్డట్లు డీఎస్పీ వివరించారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:** తెలంగాణకు నిధులివ్వడం లేదని కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ పై కేంద్రం గైడ్ లైన్స్ రూపొందించలేదని, ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని చెప్పారు. నిర్ణయమే తీసుకోనప్పుడు దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. తమిళనాడులో డీఎంకే, కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అందుకే లేని సమస్యలను సృష్టించి కేంద్రాన్ని బదనాం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ నిర్ణయం కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో ఆ రెండు పార్టీలకు దిక్కుతోచడం లేదన్నారు. అందుకే అసెంబ్లీలో సస్పెన్షన్ పేరుతో బీఆర్ఎస్ కు మరో ఆయుధాన్ని కాంగ్రెస్ అందించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీని జాకీ పెట్టినా లేపినా ప్రజలు నమ్మడం లేదనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు.

ఈరోజు కరీంనగర్ లో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఏమన్నారంటే....

**రాజాసింగ్ వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా స్పందిస్తూ....**

రాజాసింగ్ వ్యాఖ్యలను నేను వినలేదు...బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే రహస్య భేటీలు జరుగుతున్నాయి. రెండు పార్టీలు ఒక్కటే. ఆ రెండు కలిసి బీజేపీని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

**కేంద్రం తెలంగాణకు నిధులివ్వలేదనే ప్రశ్నకు బదులిస్తూ...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏమిచ్చిందో ముందు సమాధానం చెప్పమనండి. రైతులకు భరోసా నిధులివ్వడం లేదు. రుణమాఫీని పూర్తిగా అమలు చేయలేదు. ఉద్యోగులకు డీఏలియ్యలేదు. రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్, మెడికల్ బిల్స్ ఇవ్వడం లేదు. నిరుద్యోగులకు భృతి ఇవ్వడం లేదు. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదు. మహిళలకు తులం బంగారం, నెలకు రూ.2500ల ఊసే లేదు. చేసిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్స్ ఇవ్వడం లేదు. మాజీ సర్పంచులకు పెండిరగ్ బిల్స్ ఊసే లేదు. కాలేజీలకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం లేదు... అసలు మీరు ప్రజలకు చేస్తోందేమిటి? పదేపదే కేంద్రంపై ఏడవడం తప్ప కాంగ్రెస్ సాధించిందేమిటి? స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం మంజూరు చేస్తే రాష్ట్ర వాటా ఇవ్వడం లేదు. కేంద్రం వివిధ పథకాలకు నిధులిస్తే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు... అయినా కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లే. గతంలో కేసీఆర్ కూడా ఇట్లనే బదనాం చేయాలనుకున్నరు. ఏమైంది? ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేశారు. మళ్లీ కాంగ్రెస్ అదే పాట పాడుతోంది.

**జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ....**

6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించడానికి, పాలనపై దారి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే 6 గ్యారంటీలపై అఖిలపక్షం నిర్వహించాలి. అసెంబ్లీలో ఆ హామీలపై చర్చించాలి. పంటలకు నీళ్లందక 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతుంటే పట్టించుకోవడం లేదు. నీళ్లుండి కూడా సరైన ప్రణాళిక లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం వద్ద ప్రణాళిక ఏమిటి? ఇది కూడా కేంద్రానిదే తప్పని బదనాం చేయాలనుకుంటుందా? ఈ విషయాలపై చర్చించకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నయ్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో తట్టుకోలేక దెబ్బతీయడానికి ఈ రెండు పార్టీలు కలిసి ఎత్తుగడలు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ను ఎంత లేపినా పుంజుకోవడం లేదు. ఆ పార్టీ పరిస్థితి అటుఇటు కానోడి మాదిరిగా తయారైంది. ఇగ లాభం లేదనుకుని బీఆర్ఎస్ ను పెంచి పోషించి బీజేపీని దెబ్బతీయడానికి కాంగ్రెస్ కొత్త ఎత్తుగడ వేసింది. అందులో భాగంగానే అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుడు జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసి కొత్త ఆయుధాన్ని ఇచ్చింది.

**డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారనే ప్రశ్నకు స్పందిస్తూ....**

జనం సమస్యలతో తల్లడిల్లుతున్నరు. ప్రభుత్వంపై కసితో ఉన్నారు. వాళ్లను డైవర్ట్ చేసేందుకు ఈ డ్రామాలాడుతున్నరు. అందులో భాగంగానే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. అసలు డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగనేలేదు. గైడ్ లైన్స్ రూపొందించనేలేదు. ఏదీ లేకుండా ఏదో జరిగిపోతుందని ఆరోపిస్తున్నాయి. ఎందుకంటే తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వంపట్ల తీవ్రమైన వ్యతిరేక వ్యక్తమవుతోంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి దారుణంగా ఉంది. కేరళలో పరిస్థితి తెలుసు. అందుకే ఆయా పార్టీలన్నీ కలిసి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాయి. ఆ పార్టీలకు ప్రజా సమస్యలపై చర్చించడానికి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై చర్చించడానికి దమ్ము లేదు. లేనిపోని సమస్యలను సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. ప్రజలు వీటిని హర్షించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై మీడియా ప్రశ్నకు స్పందిస్తూ.....**

హైదరాబాద్ సహా తెలంగాణ డ్రగ్స్ కు అడ్డాగా మారాయి. వీటిపై చర్యల్లేవు. కానీ మిస్ వరల్డ్, తబ్లిగీ జమాతే సంస్థల సమావేశాల పేరుతో వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇవి చేస్తే హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందా? డ్రగ్స్ తో పిల్లలు అల్లాడుతున్నారు. చిన్న పిల్లలతో డ్రగ్స్ దందా చేయిస్తుంటే ఏం చేస్తున్నారు. డ్రగ్స్ కేసుపై కనీసం విచారణ లేదు. ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ పాత్ర ఉందని తెలిసినా ఎందుకు అరెస్ట్ చేయలేదు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు రేవంత్ రెడ్డి హయాంలోనే దర్జాగా విదేశాలకు వెళ్లిపోతే..ఎందుకు అడ్డుకోలేదు. కాంగ్రెస్ పారిపోయేలా చేస్తుంటే... మమ్ముల్ని పట్టుకుని రమ్మంటే ఎట్లా? మీకు దమ్ముంటే డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించండి. లిక్కర్ కేసులో కేసీఆర్ బిడ్డను ఎట్లా అరెస్ట్ చేశామో లోకమంతా చూసింది. ఈ కేసుల్లో కూడా ఎవరి పాత్ర ఉంటే వాళ్లపై ఏ విధంగా చర్యలు తీసుకుంటామో మీరే చూస్తారు. అదేమీ చేయకుండా అన్ని కేసుల్లో కేసీఆర్ కుటుంబానికి ప్రమేయం ఉందని తెలిసినా కనీసం ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా కాంప్రమైజ్ పాలిటిక్స్ చేస్తున్నరు.

నిరంతరం అబద్దాలతో ఒకవైపు కేంద్రాన్ని బదనాం చేస్తూ... ఇంకోవైపు హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీ వద్దనున్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అమ్ముతూ దోచుకోవాలని చూస్తున్నారు. ప్రజలంతా గమనిస్తున్నారు. తగిన గుణ పాఠం చెప్పే రోజులు త్వరలోనే రాబోతున్నయి.

# 15నెలల్లో రెండుసార్లు హాజరు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:** 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా జీతభత్యాలు పొందుతున్న ఏకైక ప్రతిపక్షనేత కెసిఆర్ అని సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం చెబుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్ర స్థాయిలో పర్యటించరని అన్నారు. . రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాంధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దాని కోసం రూ.1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అద్దె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు అందిస్తాం. కేసీఆర్ విషయంలో స్టేచర్‌పై మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నామని రేవంత్ చెప్పారు. కాగా, తెలంగాణ శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.



దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా

# త్వరలో ప్రయాణ ఆంక్షలు

**సంచలన నిర్ణయాలకు తెరలేపిన డొనాల్డ్ ట్రంప్..**

**న్యూ డిల్లీ , ప్రభాతసూర్యుడు:** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ తన పాలన ఎలా ఉంటుందో మరోసారి ప్రపంచ దేశాలకు తెలియజేస్తున్నారు. అమెరికాను మళ్లీ ప్రపంచంలోనే నంబర్ వన్‌గా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతన్నారు. ఈ క్రమంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రెండు నెలల వ్యవధిలోనే వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించారు. పలు దేశాలపై భారీ స్థాయిలో టారిఫ్‌లు విధించారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులను స్వదేశాలకు సాగనంపారు. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు వంటి సంచలన నిర్ణయాలకు తెరలేపిన డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పలు దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ సర్కారు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ 41 దేశాలను మూడు గ్రూపులుగా విభజించి.. ఆయా దేశాలపై ప్రయాణ పరిమితులను విధించనునట్లు తెలిసింది. మొదటి గ్రూప్‌లో అఫ్గానిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటి పది దేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ పూర్తిగా నిలిపివేయనున్నారు.ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. ఈ దేశాలపై పాక్షిక ఆంక్షలు అమలు చేయనున్నారు. ఈ దేశాలకు చెందిన పౌరులకు పర్యాటక, విద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావిస్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయింపులు కల్పించే అవకాశాలున్నాయి.మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా మొత్తం 26 దేశాలు ఉన్నట్లు తెలిసింది. ఈ దేశాలు తమ భద్రతా తనిఖీలను మెరుగుపరుచుకునేందుకు 60 రోజుల గడువు ఇస్తారు. ఆ సమయంలో లోపాలన పరిష్కరించుకోవచ్చు. ఒక వేళ ఇచ్చిన గడువులోపు ఆ దేశాలు ఆ ప్రయత్నాలు చేయడంలో విఫలం అయితే.. అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేసే అవకాశం ఉంటుంది. ఈ మేరకు అమెరికా మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. అయితే, ట్రావెల్ బ్యాన్‌పై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# భూమి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం

మొదటిపేజీ తరువాయి

గవర్నర్ ప్రసంగాన్ని తప్పుబట్టారు. వాళ్లు వారి అజ్ఞానాన్నే తమ విజ్ఞానమని అనుకుంటున్నారు. మంత్రివర్గం ఆమోదం పొందిన అంశాలనే గవర్నర్ తమ ప్రసంగంలో వినిపించారు. ఎలక్షన్ మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వంలో అమలు చేస్తున్నాం. మేం అమలు చేసే వాటినే మంత్రివర్గం ఆమోదించి గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచాం. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే? గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఉండదు. పదేళ్లు పాలించినవారు మంత్రివర్గం ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారా? వాళ్లకు గవర్నర్ పై గౌరవం లేకనే మహిళను అవమానించారు. ఇది ప్రజా ప్రభుత్వం.. మేం రాజ్యాంగబద్ధంగా వ్యవస్థను గౌరవిస్తాం. సభ్యులు ప్రస్తావించిన అంశాలన్నీ దృష్టిలో పెట్టుకుంటాం. వారి సూచనలు తీసుకునేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. పదేళ్ల విధ్వంసం, నియంతృత్వాన్ని పారద్రోలి ప్రజలు మార్పును కోరుకున్నారు? అందుకే ప్రజల ఆశీర్వాదంతో మేం ఇక్కడ ఉన్నాం. తెలంగాణ ప్రజలు 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసమే గతంలో తెలంగాణలో పోరాటాలు జరిగాయి. భూమి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం. రైతులకు రూ.20624 కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర మా ప్రభుత్వానిది. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేలా చేసిన ఘనత మా ప్రభుత్వానిది. ఎన్నికలను అడ్డు పెట్టుకుని ఆనాటి ప్రభుత్వం రైతు బంధు ఎగ్గొడితే. మేం అధికారంలోకి వచ్చిన మొదటి మూడు నెలల్లో రూ. 7625 కోట్లు రైతు బంధు రైతుల ఖాతాల్లో వేసింది మా ప్రభుత్వమని అన్నారు.

రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచిన ఘనత మా ప్రభుత్వానిది. భూమిలేని నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 12 వేలు అందిస్తున్నాం.రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదని ఆనాటి ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయలేదు.వరి వేస్తే ఉరే అని మాట్లాడారు. కానీ మేం ధాన్యం కొనుగోలు చేసి రూ.1206 కోట్లు సన్న వడ్లకు బోనస్ అందించాం. కాళేశ్వరం లేకుండానే రైతులు 1 కోటి 56 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం పండిరచారు. రైతు కమిషన్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. పోరాటాలు చేశామని చెప్పుకునే వారు ఆనాడు చంద్రబాబుకు మోకరిల్లి 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టి తెలంగాణకు శాశ్వత మరణ శాసనం రాసింది వాళ్లు కాదా? మేం అధికారంలోకి రాగానే కేంద్రంను కలిసి నీళ్ల కోసం కొట్లాడాం. వైస్ ఆశీర్వాదంతో కేంద్ర మంత్రి అయిన కెసీఆర్ పోతిరెడ్డిపాడు పొక్కను పెద్దది చేస్తుంటే చూస్తూ ఊరుకున్నది నిజం కాదా. తెలంగాణ జిల్లాలను వలస జిల్లాలుగా మార్చి రైతులను పొట్టన పెట్టుకుంది వీళ్లు కాదా . ఆనాడు వీళ్లు సహకరించకపోతే పోతిరెడ్డి పాడు పొక్క పెద్దదయ్యేదా అని అన్నారు. కెసిఆర్ కాంట్రాక్టర్లు ఇచ్చిన కమిషన్ల కోసం కక్కుర్తి పడి జూరాలను రెండు టీఎంసీ ల నుంచి ఒక టీఎంసీకి తగ్గించి? నీళ్లను శ్రీశైలంకి పంపించడం వల్ల ప్రాజెక్టును పూర్తి చేసినా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి దాపురించింది. ఎస్ఎల్బీసీని నాలుగేళ్లల్లో పూర్తి చేయాల్సింది పదేళ్లయినా పూర్తి చేయకుండా నల్లగొండకు అన్యాయం చేసింది నిజం కాదా. ఇవాళ జరిగిన ఎస్ఎల్బీసీ ప్రమాదానికి, ఎనిమిది మంది చావుకు కారణం మీరు కాదా. కృష్ణా పరివాహక ప్రాంతంలో పదేళ్లలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేదు. మా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి వస్తుందని ఇవాళ సభ నుంచి వెళ్లిపోయారు. 15 నెలల్లో కెసిఆర్ సభకు కేవలం రెండుసార్లు మాత్రమే వచ్చారు. ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుని ప్రజలను వారి కర్మకు వదిలేసిన నాయకుడు కెసిఆర్. ఎస్ఎల్బీసీ, డిరడి పూర్తి చేసి ఉంటే నల్లగొండ కష్టాలు తీరేది కదా. కెసీఆర్ ఏ రోజు వస్తే ఆరోజు కృష్ణా జలాలపై చర్చ పెడదాం. లెక్కలతో సహా నిరూపించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. మాది తప్పయితే బీఆర్ఎస్ నాయకులకు నేను క్షమాపణ చెపదానికి సిద్ధం. ఈ సవాలుకు కెసీఆర్ సిద్ధమా చెప్పాలన అన్నారు.

రోజుకు 10 టీఎంసీలు తరలించుకుపోయే ప్రాజెక్టులు పక్క రాష్ట్రం నిర్మిస్తుంటే కెసిఆర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. ఒక సామాన్య రైతు గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళితే? విధి లేని పరిస్థితుల్లో ఆనాటి ప్రభుత్వం ఇంప్లీడ్ అయింది. రోజమ్మ రొయ్యల పులుసు తిని విశ్వాసం చూపిన కెసిఆర్? రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరును పడావు పెట్టారని అన్నారు.

15.03.2025 శనివారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక


# భారీగా పెరిగిన భూముల రేట్లు

**వరంగల్, ప్రభాతసూర్యుడు:**

వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయమై కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తన అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటించారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, పౌర విమానయాన శాఖలు, అలాగే జీఎంఆర్ సంస్థ మధ్య ఎన్నో చర్చలు జరిగాయి. ముందుగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం నిర్మించకూడదని జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉన్నప్పటికీ.. కేంద్రం, రాష్ట్రం జీఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరులో విమానాశ్రయ నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ నిర్ణయంతో పాటు.. మామునూరు నుంచి వర్ధన్నపేట, ఐనవోలు మండలాల వరకు.. అలాగే కాజీపేట మండలంలోని ఉర్సుగుట్ట నుంచి భట్టుపల్లి ప్రాంతం వరకు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు మరింత గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్, భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో భూముల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ముఖ్యంగా.. మామునూరు ప్రధాన రహదారికి



అనుసంధానమయ్యే ప్రాంతాల్లో భూముల ధరలు గజానికి రూ.10,000 నుంచి రూ.11,000 మధ్య ఉంటే, ప్రస్తుతం ఆ ధరలు గజానికి రూ.22,000 నుంచి రూ.25,000 దాకా పెరిగాయి. వరంగల్ నుంచి ఖమ్మం వెళ్లే ప్రాంతంలో ఎకరం భూమి దాదాపు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల మధ్య పలుకుతుండటం గమనార్హం.మామునూరు విమానాశ్రయం నిర్మాణంతో పాటు.. ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో భూసేకరణ కార్యక్రమాలు కూడా వ్యాపార ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అయితే.. గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ కోసం నోటిఫికేషన్లు జారీ చేసి.. రూ.205 కోట్ల కేటాయింపులు చేసిన తర్వాత.. ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత వేగంగా అభివృద్ధి చెందినట్లు పలు రిపోర్టులు చెబుతున్నాయి.మామునూరు విమానాశ్రయ చరిత్రను మాట్లాడితే.. 1930లో నిజాం హయాంలో నిర్మించబడిన ఈ విమానాశ్రయం.. వివిధ కారణాలతో 1980లో మూతపడిరది. నిజాం కాలంలో 1,875 ఎకరాలు కేటాయించిన ఈ భూములలో.. తాజాగా 253 ఎకరాలు అదనంగా అవసరమవుతుందని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ విమానాశ్రయ ఏర్పాటుతో, మామునూరు మరియు దాని పరిసర ప్రాంతాలలో కనెక్టివిటీ పెరగడం మాత్రమే కాకుండా, పెద్ద పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఈ ప్రాంతానికి రాగలవు. దాంతో.. ఇక్కడ సాంకేతిక, వాణిజ్య, ఆర్థిక రంగాల్లో భారీ మార్పులు రావడం ఖాయం. ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత, మామునూరు ప్రాంతం ఆదాయాన్ని పెంచుకోవడం, ఆదాయ మార్గాలు విస్తరించడం, అలాగే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రేరణ కాబోతుంది. ఇది కాకుండా.. భవిష్యత్‌లో పరిశ్రమలు, సాంకేతిక కేంద్రాలు, అలాగే ఎగుమతులు, దిగుమతులు కూడా పెరిగి.. ఇక్కడ వ్యాపార వాతావరణం మరింత పోటీగా మారనున్నాయి.

## 1000 రూపాయిల గిఫ్ట్...
# 51 లక్షలమోసం

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు:**

ఈ రోజుల్లో, చాలా పనులు ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయి. కూరగాయలు కొనడం నుంచి క్యాబ్ బుకింగ్ వరకు అన్ని పనులను అరచేతిలోని మొబైల్ నుంచే చేయవచ్చు. ఇప్పుడు, జేబులో ఎక్కువ డబ్బును కూడా తీసుకువెళ్లడం లేదు. నగదు లావాదేవీలు ఖఠఐ ద్వారా జరుగుతున్నాయి. ఈ ఆన్‌లైన్ గేమ్ ప్రజల పనులను సులభంగా మార్చింది ద అందరికీ బాగా నచ్చింది. అదే సమయంలో, అనేక సమస్యలు కూడా సృష్టించింది. ఆన్‌లైన్ లావాదేవీల వల్ల చాలామంది ప్రజలు మోసాల బాధితులుగానూ మారుతున్నారు. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్ట్ చాలా వేగంగా వ్యాపించింది. షేర్ మార్కెట్‌లో భారీ లాభాలు వస్తాయని చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇదే తరహాలో, ఇటీవల మరో పెద్ద మోసం వెలుగులోకి వచ్చింది. కేవలం రూ.1,000 ఓచర్ కోసం ఒక మహిళ రూ.51 లక్షలు పోగొట్టుకుంది. ఢిల్లీ సమీపంలోని గ్రేటర్ నోయిడా ప్రాంతానికి చెందిన మీను రాణి అనే మహిళను సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ ద్వారా ఓ అపరిచితుడు సంప్రదించాడు. తన పేరు హరి సింగ్ అని, తాను 15 సంవత్సరాల అనుభవం ఉన్న పెట్టుబడి నిపుణుడిని అని పరిచయం చేసుకున్నాడు. మీను రాణితో మాట్లాడిన తరువాత, ఆమెను ఒక వాట్సాప్ గ్రూపులో చేర్చాడు. ఆ తర్వాత, అదే గ్రూపులోని మరొక మహిళ మీను రాణిని సంప్రదించింది. మహిళా పెట్టుబడిదారులకు రూ. 1000 విలువైన అమెజాన్ ఓచర్‌లు పంపుతున్నట్లు రెండో మహిళ మీను రాణికి చెప్పింది. దీని కోసం ఆమె తన అమెజాన్ ఖాతాలోకి లాగిన్ అవ్వాలని సూచించింది. మీను రాణి అమెజాన్ అకౌంట్‌లోకి లాగిన్ అయిన వెంటనే ఆమెకు వెయ్యి రూపాయలు వచ్చాయి. దీంతో, ఆ వాట్సాప్ గ్రూప్ మీద మీను రాణికి నమ్మకం కుదిరింది. సరిగ్గా ఇక్కడే ఆమె సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడిరది. ఆన్‌లైన్ మాయగాళ్లు మీను రాణి నమ్మకాన్ని గెలుచుకున్నారు ద స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టాలని ఆమెను ప్రలోభపెట్టారు. తమకు షేర్ మార్కెట్ అంటే కొట్టిన పిండి అని ద ఒక్క నెలలో మూడు నుంచి ఐదు రెట్ల లాభం ఇస్తామని హామీ ఇచ్చారు. దీనికి సాక్ష్యంగా, అదే గ్రూప్‌లో ఉన్న మరికొందరి గురించి చెప్పారు, వాళ్లు లక్షలు ఆర్జిస్తున్నట్లు నమ్మించారు. మీను రాణి తన బంధువుల నుంచి డబ్బు అప్పుగా తీసుకొని చిన్న మొత్తాలలో పెట్టుబడి పెట్టింది. ఆ కేటుగాళ్లు, మీను రాణి పెట్టుబడిపై లాభాలు వచ్చాయంటూ నకిలీ యాప్‌లలో లాభాలు చూపించారు. కానీ, డబ్బును ఆమె చేతికి ఇవ్వలేదు. ఆశ పెరిగిపోయిన మీను రాణి మరింత డబ్బు పెట్టుబడి పెట్టడానికి బంధువుల నుంచి ఇంకా రుణం అడిగింది. ఓ బంధువుకు అనుమానం వచ్చి ఆరా తీయగా ఈ మోసం మొత్తం బయటపడిరది. అప్పటికే రూ. 51 లక్షలు పోయాయి. ఎవరైనా సోషల్ మీడియా ద్వారా మిమ్మల్ని సంప్రదించి డబుల్ లాభాలు, ట్రిపుల్ లాభాలు అని ఊదరగొట్టి ద డబ్బులు పెట్టుబడి పెట్టమని అడగవచ్చు. అదంతా మోసమని గ్రహించండి, అలాంటి మాయగాళ్ల ఉచ్చులో పడకండి. ఒకవేళ మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటే, ముందుగా ఆ లావాదేవీ చేస్తున్న యాప్‌పై దృష్టి పెట్టండి. మిమ్మల్ని సంప్రదించిన వ్యక్తి నిజాయితీపరుడో, కాదో తెలుసుకోవడానికి అతని పేరును, అతని కంపెనీ గురించి గూగుల్‌లో శోధించండి. ఒకవేళ మీ డబ్బు ఇరుక్కుపోతే సమయం వృథా చేయకుండా ''నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేసి మీ ఫిర్యాదును నమోదు చేయండి.

# సస్పెన్షన్ కు విరుగుడు మంత్రం

## వ్యూహాల్లో గులాబీ నేతలు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి.. స్పీకర్‌పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. చివరికి ఆయన సస్పెన్షన్‌కు దారి తీశాయి. ప్రజా సమస్యలపై గౌరవప్రదమైన చర్చ చేయాల్సిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..హద్దులు దాటి మాట్లాడారు. ముఖ్యంగా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వ్యకమయ్యాయి. కాంగ్రెస్ నేతలు ఆయన మాటలపై మండిపడ్డారు. స్పీకర్ స్థానానికి ఇచ్చే మర్యాద ఇదేనా అంటూ కడిగిపాడేశారు. మీడియాలో కూడా దీనిపై గట్టిగానే చర్చ జరిగింది. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై కవిత, కేటీఆర్, హరీష్ రావులు సచివాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. మొత్తం వ్యవహారాన్ని డైవర్ట్ చెయ్యాలని ప్రయత్నించారు. కానీ, అప్పటికే నష్టం జరిగిపోయింది.జగదీశ్ రెడ్డి తమ పార్టీ నేత కాబట్టి.. తప్పని పరిస్థితుల్లో మద్దతుగా నిలవాల్సి వచ్చిందని పార్టీ శ్రేణులు అంటున్నాయి. పైగా.. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ సైతం అసహనం వ్యక్తం చేశారని తెలిసింది. జగదీశ్ రెడ్డికి క్లాస్ పీకారని సమాచారం. ఇకపై నోరు జాగ్రత్త.. బేకారు మాటలు వద్దని హెచ్చరించారని తెలిసింది. కేవలం ఒక్క రోజు మాత్రమే సభకు హాజరైన కేసీఆర్.. మున్ముందు జరిగే సమావేశాలకు కూడా హాజరయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో ఒక సెషన్ మొత్తానికి జగదీష్ రెడ్డి సస్పెండ్ కావడమనేది బీఆర్ఎస్‌కు మింగుడు పడని విషయం.అసెంబ్లీ సమావేశాలకు ముందు కేసీఆర్ ప్రత్యేకంగా బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే.

అప్పుడే ఆయన ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో జగదీశ్ రెడ్డితో ఆ వ్యాఖ్యలు కేసీఆరే చేయించి ఉంటారని కాంగ్రెస్




నేతలు సందేహిస్తున్నారు. ఆయన వ్యాఖ్యల వివాదం అటు తిరిగి ఇటు తిరిగి కేసీఆర్‌కు తగలడంతో పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. అందుకే, ఆయన సస్పెన్షన్ విషయంపై నిరసనలు ఆపేసినట్లు తెలుస్తోంది. పైగా హోలీ సందడిలో వారి నిరసనలు పట్టించుకొనేవారు కూడా ఎవరూ లేరని, అందుకే మళ్లీ అసెంబ్లీ సమావేశాల టైమ్‌లోనే నిరసనలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

అయితే బీఆర్ఎస్ దగ్గర ఉన్న మరో ఆప్షన్.. సస్పెన్షన్ అంశాన్ని రాజకీయం చెయ్యడం. దీనిపై వారు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. అలాగే సభలో మిగతా ఎమ్మెల్యేలతో కూడా అలాగే మాట్లాడించి సస్పెండ్ అయ్యేలా వ్యూహం రచిస్తుందా? లేదా అక్కడితో ఆ మ్యాటర్ వదిలేస్తుందా అనేది చూడాలి. అయితే, ఈ విషయాన్ని అక్కడితో వదిలేస్తే జగదీశ్ రెడ్డి తప్పు చేశారని బీఆర్ఎస్ అంగీకరించినట్లు అవుతుంది. ఈ నేపథ్యంలో ఆయన మాటల గురించి కాకుండా.. కేవలం సస్పెన్షన్ విషయాన్నే హైలెట్ చేస్తూ నిరసనలకు దిగే అవకాశం ఉంది. మరి దీనిపై కేసీఆర్ వ్యూహం ఏ విధంగా ఉంటుందో చూడాలి. సస్పెన్షన్‌పై నిరసన? లేదా సైలెన్సా అనేది చూడాల్సి ఉంది.

# ప్రతిపక్ష పాత్ర పోషించే ఉద్దేశ్యం లేదా

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తానని పార్టీ వర్గాలతో చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అసెంబ్లీకి డుమ్మాకొట్టారు? రెండు సార్లు పవర్‌లో ఉన్నప్పుడు అసెంబ్లీలో విపక్షాలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిన గులాబీ బాస్.. ఇప్పుడు ప్రతిపక్షనేత పాత్ర పోషించడానికి వెనకాడుతున్నారు .. గత బడ్జెట్ సమావేశాల్లో వ్యహరించినట్లు ఈ సారి కూడా గవర్నర్ ప్రసంగం రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు.. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత హోదాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారా? లేదా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. ఇటీవల బీఆర్ఎస్ వర్గాల ముందు ఈ సారి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతానని కేసీఆర్ ప్రకటించినట్లు ప్రచారం జరిగింది.. దానికి తగ్గట్లేఅసెంబ్లీ సమావేశాల ముందు రోజు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చారు.. సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్?.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై తనపార్టీ సభ్యులకు కేసీఆర్ దిశా నిర్ధేశం చేశారంట.దాంతో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు స్టార్ట్ అయినప్పటి నుంచి కేసీఆర్‌పైనే అందరి దృష్టి పడిరది. అనుకున్నట్లే సభకు హాజరైన గులాబీబాస్ గవర్నర్ ప్రసంగం రోజున సభలో కనిపించారు. ఆరు నెలల తర్వాత సభకు వచ్చిన కేసీఆర్ ?ప్రతిపక్ష నేత హోదాలో బీఏసీ సమావేశానికి హాజరుకాలేదు..రెండవరోజు బడ్జెట్



సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం జరిగినా కేసీఆర్ దుమ్మా కొట్టడం చర్చినీయంశంగా మారింది. ఆ క్రమంలో సభా ప్రాంగణంలో ఎవరిని కదిపినా కేసీఆర్ అసెంబ్లీ హాజరుపైనే చర్చ నడుస్తుంది.గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగేటప్పుడు.. బీఆర్ఎస్ తరపున కేసీఆర్ మాట్లాడతారని తొలుత ప్రచారం జరిగింది. అయితే ఆయన అసలు అసెంబ్లీకే హాజరుకాలేదు. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక తొలి శాసనసభ సమావేశాలు జరిగినప్పుడు తుంటికి గాయం కారణంగా ఆస్పత్రిలో చేరిన కేసీఆర్ సభకు హాజరుకాలేదు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీకి వచ్చి వెళ్లిన ఆయన గత ఏడాది బడ్జెట్ సమావేశాల్లో కూడా ఒక్క రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు. ఆయన ఈ సారి బడ్జెట్ సమావేశాలకు హాజరుకానున్నారని పెద్దఎత్తున బీఆర్ఎస్ వర్గాలు ప్రచారం చేశాయి. కానీ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు గవర్నర్ ప్రసంగానికి హాజరై.. రెండోరోజు సభకు రాకుండా ఆయన ముఖం చాటేశారు. అయితే ఈనెల 19న బడ్జెట్ ప్రవేశ పెట్టే సందర్భంగా కేసీఆర్ సభకు వచ్చే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. తమకు ఈ సారి అధికారం కట్టబట్టలేదనే కోపంతో కేసీఆర్ జనాలపై అలుగుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గెలుపు ఓటములు సహజమని.. ఇప్పటి నుంచే ఆయన ప్రజా సమస్యలపై గళం విప్పితే.. జనం హర్షిస్తారని సూచిస్తున్నారు.ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలందరూ కేసీఆర్ ను అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని?డిమాండ్ చేస్తూనే ఉన్నారు. కేవలం అసెంబ్లీకి రాకుంటే స్పీకర్ చర్యలు తీసుకుంటారన్న భయంతో ఆరు నెలలకు ఒక సారి వచ్చి వెళ్లడం తప్ప .. ఆయనకు సభలో ప్రతిపక్ష నేత పాత్ర పోషించే ఉద్దేశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , అసెంబ్లీ సెక్రటరీకి హస్తం పార్టీ నేతలు ఫిర్యాదు చేసే వరకు వచ్చింది పరిస్థితి. అయినా ఆయన తిరిగి అసెంబ్లీకి డుమ్మా కొట్టడం అటు పొలిటికల్ సర్కిల్స్‌తో పాటు పబ్లిక్‌లోనూ విమర్శలపాలవుతోంది.

## ఇస్కాన్ ఆలయంలో చైతన్య మహాప్రభు 538వ ఆవిర్భావ తిథి

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ చైతన్య మహాప్రభు 538వ ఆవిర్భావ తిథి అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా అత్తాపూర్లోని ఇస్కాన్ ఆలయం లో హరే కృష్ణ నామజపంతో మార్మోగిపోయింది. కార్యక్రమంలో ఐదువేల మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 7.30 గంటలకు దర్శన హారతి నిర్వహించారు. 8 గంటల నుంచి శ్రీ చైతన్య మహాప్రభు లీలలపై ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగాయి. సాయంత్రం మహా అభిషేకం, చప్పన్ భోగ్ నైవేద్యం గౌర హారతి అందించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 2 వేల మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయం వేదికగా ఇస్కాన్ వ్యవస్థాపక ఆచార్య ఎ.సి. భక్తివేదాంత స్వామి ప్రభు పాద మార్గదర్శకత్వంలో సేంద్రియ వ్యవసాయ ప్రాజెక్టుల అభివృద్ధి, గో సంరక్షణ, భగవద్గీత, భాగ వతం వంటి వేద పుస్తకాల పంపిణీ చేపడుతు న్నామని నిర్వాహకులు తెలిపారు.



# రాములమ్మ దూకుడు షురూ

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు వుండరు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు, ఎప్పుడు ఏ పార్టీ వైపు మారుతారో చెప్పడం కష్టమే. అలా ఉన్నాయి రాజకీయాలు కూడా. కేవలం తెలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. కాకపోతే తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. తెలంగాణ కాంగ్రెస్‌లో ఫైర్ బ్రాండ్ విజయశాంతి. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఆమె పదవి అందుకున్నారు. అంతకుముందు టీఆర్ఎస్ తరపున మెదక్ నుంచి ఎంపీగా గెలుపొందారు. మారిన రాజకీయాల నేపథ్యంలో గత ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో అడుగుపెట్టారు. స్టార్ క్యాంపెయిన్‌గా చాలా నియోజకవర్గాలను తిరిగారు. ఎమ్మెల్యే కోటాలో ఆమెకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చింది కాంగ్రెస్.రాములమ్మ సేవలు ఎమ్మెల్సీగా కాకుండా మరింత విస్తృతం చేయాలని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ఈ క్రమంలో విజయశాంతికి హైకమాండ్ కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ఓ వార్త హంగామా చేస్తోంది. రేవంత్ కేబినెట్‌లో చోటు కల్పించబోతున్నట్లు తెలుస్తోంది. కేబినెట్‌లోకి తీసుకున్న తర్వాత ఆమెకి ఏ పదవి ఇస్తారనే దానిపై రకరకాలుగా ప్రచారం సాగుతోంది.రేవంత్ కేబినెట్‌లో దాదాపు ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఏడాదిగా వాటిని భర్తీ చేస్తారని ప్రచారం సాగింది. ఇప్పటివరకు పెండిరగ్‌లో పడుతూ వస్తోంది. కేబినెట్ విస్తరణలో రాములమ్మతోపాటు మిగతా నేతలకు పదవులు ఇస్తారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విజయశాంతికి మంత్రి పదవిని ఇవ్వడం ద్వారా పార్టీకి అడ్వాంటేజ్ అవుతుందని హైకమాండ్ లెక్కలు వేస్తోంది.ఏకగ్రీవంగా విజయశాంతి ఎన్నికైనట్టు ప్రకటించగానే గురువారం సాయంత్రం మీడియా ముందుకు వచ్చేశారు విజయశాంతి. బీజేపీతోపాటు బీఆర్ఎస్‌పై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ ఏం చేసింది.. గతంలో కేసీఆర్ ఏమి చేశారు? మొత్తం గుట్టు విప్పి బయట పెట్టారు. ఈ రెండు పార్టీలకు తాను సేవలు అందించానని, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చిందన్నారు. తాను ఎమ్మెల్సీ అయినందుకు ఎందుకు బాధపడుతున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు.ప్రస్తుతం రాములమ్మ వ్యవహారశైలిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఆమె మాట్లాడిన ప్రతీ మాటను గమనిస్తున్నారు. గతంలో జరిగిన విషయాలు ఆమె బయట పెట్టడంతో ప్రస్తుతానికి ఆ పార్టీ నేతలు నోరు మెదపలేదు. ఎందుకంటే గతంలో ఏం జరిగిందో ఇప్పుడున్న నేతల్లో కొంతమంది మాత్రమే తెలుసు.

అసెంబ్లీ సమావేశాల తర్వాత పార్టీ నేతలతో సమావేశం కావాలని నిర్ణయించారట కేసీఆర్. దీనిపై ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది. విజయశాంతికి ఏ విధంగా చెక్ పెట్టాలని దానిపై వ్యూహ రచన చేస్తున్నారట. ఆమెని కంట్రోల్ చేయకుంటే పార్టీకి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది సీఎం రేవంత్‌రెడ్డి దూకుడుగా వెళ్లారు. సెకండ్ ఇయర్ రాములమ్మ వంతు కానుంది. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు కారు పార్టీ నేతలు. ఈమెని ఎదుర్కోవడం అంత ఈజీ కాదన్న రీసౌండ్ కారు పార్టీలో అప్పుడే మొదలైపోయింది. మొత్తానికి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక మరింత ఆలస్యం

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

బీజేపీ తెలంగాణ అధ్యక్షుని నియామకం మరింత ఆలస్యమయ్యేలా ఉంది. ముందుగా పార్టీ నేతలు పేర్కొన్న ప్రకారం ఈనెల రెండో వారంలోపు నియామకం చేపట్టాల్సి ఉంది. అయితే ఎవరిని నియమించాలనే అంశం అధిష్ఠానానికి తలనొప్పి వ్యవహారంగా మారిందని తెలుస్తోంది.గతంలో ఎప్పుడు లేనంత పోటీ నెలకొన్న నేపథ్యంలో అధ్యక్ష పదవికి పైరవీలు, ప్రయత్నాలు భారీగా పెరిగాయని తెలుస్తోంది. అందుకే ఎవరిని అధ్యక్షున్ని చేయాలనే అంశంపై పార్టీ పెద్దలు సమాలోచనలు చేస్తున్నారని పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఈ నెలాఖరులోపు కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని ప్రచారం కొనసాగుతోంది. ప్రస్తుతం తెలంగాణలో బీసీవాదంపైనే ప్రధానంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికపై పార్టీపెద్దలు ఆలోచనలో పడ్డారని అంటున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లతో పెద్దగా సత్తా చాటలేకపోయిన బీజేపీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఏకంగా 8 సీట్లు గెలుచుకొని ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్‌కు సవాల్ విసిరింది.తాజాగా జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీని కూడా కోల్పోగా, బీజేపీ ఏకంగా రెండు సీట్లు సాధించి సత్తా చాటింది. ఇక బీఆర్ఎస్ కనీసం పోటీ కూడా చేయలేకపోయింది. గెలుపు గుర్రం లాంటి పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడి సీటు అంటే ఎంత పోటీ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలోనే ఈ పీఠంపై కన్నేసిన నేతలు.. ఢల్లీలోని పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.దీనికి తోడు కీలకమైన రాష్ట్రంలో ఎవరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుదనే విషయంలో పార్టీ అధిష్ఠానం సైతం రొటీన్‌గా కొందరిపైనే ఆధారపడకుండా వివిధ మార్గాల ద్వారా నివేదికలు తెప్పించుకొని అధ్యయనం చేస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవుతోందని అంటున్నారు. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక ఏప్రిల్ మొదటి వారంలో ఉంటుందని పార్టీ నేతలు చెబుతున్నారు.






# వెనకబట్ట కులాలకు కాంగ్రేస్ ప్రభుత్వం అండ

## పీషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్

**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు**

రాష్ట్రంలోని బీసీ వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పీషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అన్నారు. బాగ్ లింగంపల్లి లోనీ సుందరయ్య విజ్ఞాన భవన్ లో జరిగిన రజకుల ఆత్మగౌరవ సభకు పీషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ.. రజకుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని, రజక కుటుంబాల సంక్షేమానికి రేవంత్ సర్కార్ పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు. రజక కులస్థుల వినతి మేరకు విరనారి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు, రజక ఫెడరేషన్ కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రజక సంగం నాయకులు పాల్గొన్నారు.



15.03.2025 శనివారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక



## ఎడిటోరియల్



## ఆర్థిక మాంద్యం దిశగా ప్రపంచం

### 2022 తర్వాత అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు

అమెరికాలో అసలేం జరుగుతోంది..? డొనాల్డ్ ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత ప్రపంచంలో పరిస్థితులన్నీ అల్లకల్లోలంగా మారాయి. ఇప్పుడు ఏకంగా అమెరికా ఆర్థిక వ్యవస్థే అతలాకుతలం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ట్రంప్ దెబ్బకు ఇది వరకు ఎన్నడూ లేని విధంగా తాజాగా అమెరికన్ స్టాక్ మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే, అమెరికాలో మళ్లీ మాంద్యం రాబోతోందా అనే డౌట్లు వస్తున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యింది. ఇటీవల ఎప్పుడూ లేనంతగా భారీ పతనాన్ని చవిచూసింది. అధిక అమ్మకాల ఒత్తిడితో అమెరికన్ మార్కెట్ టెన్షన్ పెంచింది. నాస్‌డాక్, ఎస్ అండ్ పీ దారుణంగా పడిపోగా? ఏకంగా నాలుగు ట్రిలియన్ డాలర్లు? అంటే, రూ.349 లక్షల కోట్ల మేరకు తుడిచిపెట్టుకుపోయింది. ఫ్రాన్స్, యూకే వంటి కొన్ని దేశాల జీడిపి కంటే ఇది ఎక్కువ మొత్తం. ఈ పరిణామంతో అగ్రరాజ్యంలో ఆర్థికమాంద్యం నెలకొందనే వాదనలు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, దీనింతటికీ కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న వాణిజ్య విధానాలే అని అభిప్రాయం ఉంది. మెక్సికో, కెనడా, చైనాలపై భారీగా సుంకాలు విధించడం వంటి చర్యలు స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోవడానికి దారి తీశాయని అంటున్నారు. భారత్ సహా వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్ యుద్ధం తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ట్రేడ్ వార్ మొదలవ్వగా? ఆర్థిక మాంద్యం ఏర్పడిరదనే ఆందోళనలు ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఫలితంగా భారీగా అమ్మకాలు కొనసాగాయి. ప్రధానంగా టెక్నాలజీ సెగ్మెంట్‌కు చెందిన షేర్లను ఇన్వెస్టర్లు అమ్ముకున్నారు. 2022 తర్వాత ఈ సెగ్మెంట్‌లో అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు ఇదే. ఈక్విటీలు మాత్రమే కాకుండా? కార్పొరేట్ బాండ్స్, క్రిప్టోకరెన్సీ సహా ఇతర రంగాల్లో కూడా భారీ అమ్మకాల రోజంతా కొనసాగాయి.ఇక, భారత్ సహా కెనడా, మెక్సికో, చైనా వంటి అనేక దేశాలపై డొనాల్డ్ ట్రంప్ కొత్తగా టారిఫ్‌ను ప్రకటించడం మార్కెట్‌లో అనిశ్చితికి దారి తీసినట్టయింది. ఎస్ అండ్ పీ 2.7, నాస్‌డాక్ నాలుగు శాతం మేర క్షీణించింది. గత ఏడాది డిసెంబర్‌లో గరిష్ట స్థాయిలో అమెరికా షేర్ మార్కెట్ పతనం కాగా.. ఈ నాలుగు నెలల్లో దాన్ని మించిన స్థాయిలో పడిపోవడం చర్చనీయాంశమైంది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 890 పాయింట్లు పతనమైంది 41,911.71 వద్ద దాని ట్రేడిరగ్ ముగిసింది. ఎస్ అండ్ పీ 155.64 పాయింట్లను నష్టపోయి.. 5,614.56 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇదే అతిపెద్ద పతనం. ఈ క్రమంలో? నాస్‌డాక్ 727.90 పాయింట్ల మేర నష్టపోయింది. 17,468.32 వద్ద ట్రేడిరగ్ ముగిసింది. ఇక, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా షేర్లు కూడా 15 శాతానికి పైగా పడిపోయాయి. డిసెంబర్ 17 నుండి ఈ సంస్థ షేర్ వాల్యూ 50 శాతం ఆవిరయ్యింది. 2020 సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద ఇంట్రాడే పతనం ఇదే. దీనితో, ఆర్థిక మాంద్యం భయంతో అమెరికా ట్రెజరీ దిగుమతులు భారీగా పడిపోయాయి. టాప్ టెక్ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా, మెటా, ఆల్ఫాబెట్ తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోగా వాటి షేర్ల ధరలు 4% నుండి 11% మధ్య పడిపోయాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్ షేర్లు కూడా కుదేలయ్యాయి.అమెరికా మార్కెట్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపించింది. ట్రంప్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల తర్వాత పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గింది. దీనితో అమెరికా ప్రభుత్వ బాండ్లకు డిమాండ్ తగ్గింది. సాధారణంగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు అంచనాలతో పాటు కదిలే 2 సంవత్సరాల నోట్ దిగుబడి 10.4 బేసిస్ పాయింట్లు తగ్గి 3.898 శాతానికి చేరుకుంది. ఇది మార్చి 7న ఆలస్యంగా 4.002 శాతం నుండి, సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద రోజువారీ తగ్గుదలకు దారి తీసింది. బెంచ్‌మార్క్ యూఎస్ 10`సంవత్సరాల నోట్ల దిగుబడి 9.3 బేసిస్ పాయింట్లు తగ్గి 4.225 శాతానికి చేరుకోగా? 30`సంవత్సరాల బాండ్ దిగుబడి 6.9 బేసిస్ పాయింట్లు తగ్గి 4.548 శాతానికి చేరుకుంది. ఇక, ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లలో అనిశ్చితి ఒపెక్ G ఉత్పత్తిదారుల నుండి పెరుగుతున్న ఉత్పత్తితో పాటు పెట్టుబడిదారులను టెన్షన్ పెట్టగా? చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే, ఇరానియన్ చమురు ఎగుమతులపై ఆంక్షలు నష్టాలను పరిమితం చేశాయి. అలాగే, గత వారం చివర్లో అమెరికా ద్రవ్యోల్బణ డేటాపై ఆధారపడి? భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా బంగారం ధరలు కూడా పడిపోయాయి. చివరికి, క్రిప్టోకరెన్సీ కూడా నవంబర్ తర్వాత కనిష్ట స్థాయిని తాకింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్? మాంద్యాన్ని ఎదుర్కోవడం కోసం చాలా ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. నాలుగు దశాబ్దాలలో అత్యంత తీవ్రమైన ద్రవ్యోల్బణాన్ని తగ్గించి, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి మునిగిపోకుండా కాపాడారు. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికల ప్రకారం? దేశం ఇంకా మాంద్యం ప్రమాదం నుండి బయటపడలేదని హెచ్చరించాయి. నిజానికి, 2006లో హౌసింగ్ మార్కెట్ పతనం వంటి ఆర్థిక అసమతుల్యతల నుండి? 2020లో ప్రపంచ వ్యాపారాన్ని తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి వంటి ఆర్థిక షాక్ వరకు మాంద్యాలు అనేక విధాలుగా మొదలౌతాయి. అయితే, ఇప్పుడు అమెరికా ఎదుర్కుంటున్న మాంద్యం ఇంతకు మించింది. అనేక వ్యాపారాలు, వినియోగదారులు ఎదుర్కొంటున్న కఠినమైన ఆర్థిక పరిస్థితుల నుండి ఈ మాంద్యం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. గతేడాది ఫెడ్ వడ్డీ రేట్లను 23 సంవత్సరాల్లో అత్యధిక స్థాయికి పెంచడం ద్వారా? ఆస్తిని కొనుగోలు చేయడానికి రుణాలు కోరుకునే వాళ్లకి, లేదంటే, క్రెడిట్ కార్డ్ రుణాన్ని ఉన్న అమెరికన్లను మరింతగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇక, ఇటీవలి మార్కెట్ పతనం ఆర్థిక వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసింది. దీనితో కంపెనీలు ఉద్యోగాలను తగ్గించడం, కొత్త నియామకాలను నిలిపివేయడం వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో వినియోగదారులు డబ్బు ఖర్చు చేయడానికి వెనుకాడే పరిస్థితి వస్తోంది. ఇదే మాంద్యాన్ని మరింత పెంచే అవకాశం ఉంది. ట్రంప్ మాత్రం దాని దిశగా ఎలాంటి కామెంట్లు చేయట్లేదు. పైగా, 2025లో ఆర్థిక మాంద్యం వస్తుందా అని ట్రంప్‌ను అడిగితే మండిపడుతున్నారు. 'ఇలాంటి విషయాలను అంచనా వేయడం అసహ్యం అనీ? ఇది పరివర్తన కాలం గనుక? యునైటెడ్ స్టేట్స్‌కు డబ్బును తిరిగి తీసుకొచ్చే క్రమంలో? కాస్త సమయం పడుతుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, అమెరికా ఆర్థిక వ్యవస్థ పటిష్టమైన స్థితిలో ఉందని, కానీ రుణ వ్యయాలను తగ్గించుకునేందుకు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ అన్నారు. మరోవైపు, మార్కెట్లు పతనం అవుతున్నా ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని వైట్ హౌస్ అధికార వర్గాలు చెబుతున్నాయి. మాంద్యం భయాలు అవసరం లేదనీ? ట్రంప్ వేస్తున్న సుంకాల విషయంలో కూడా అస్పష్టత త్వరలో తొలగిపోతుందని అంటున్నారు. ఈ పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.పరిస్థితుల్లో ఇన్వెస్టర్లకు ఉన్న ఒకే ఒక్క హోప్? ఫెడరల్ రిజర్వ్, వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయం మాత్రమే. అందుకే, దాని కోసం పెట్టుబడీదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరీ, రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

## పెళ్లి కోసం నానా తంటాలు

### కులాంతర వివాహాలకు యత్నాలు

తెలుగు రాష్ట్రాలో ఓ తరానికి పెళ్లి అనేది పెద్ద సమస్యగా మారిపోయింది. ఏపీ, తెలంగాణల్లో కొన్ని కులాల్లో పెళ్లి చేసుకోడానికి ఆడపిల్లలు లేకపోవడంతో కులాంతర వివాహాలకు సైతం సై అంటున్నారు. దీంతో ఇదే అదనుగా నకిలీ ముఠాలు చెలరేగిపోతున్నాయి. తాజాగా జరిగిన ఓ ఉదంతంతో పోలీసులు, న్యాయవాదులు తలలు పట్టుకున్నారు.విజయవాడ శివార్లలోని గ్రామానికి చెందిన ఓ యువతికి నగరంలోని పాతబస్తీ ప్రాంతానికి చెందిన యువకుడితో వివాహం జరిగింది. వారికి మూడున్నరేళ్ల వయసు ఉన్న కుమార్తె కూడా ఉంది. కోవిడ్‌కు ముందు వరకు యువకుడు కుటుంబ వారసత్వంగా వచ్చిన వ్యాపారాలు చేసేవాడు. కోవిడ్ కు కొద్ది నెలల ముంద వ్యాపారాల్లో అంతగా లాభాలు రావడం లేదంటూ యువతి భర్తపై ఒత్తిడి చేసి దుస్తుల వ్యాపారం ప్రారంభించింది.విజయవాడ శివార్లలోని కొండపల్లిలో ఏర్పాటు చేసిన దుస్తుల షోరూమ్ నిర్వహణ కోసం సొంత డబ్బుతో పాటు అధిక వడ్డీలకు అప్పులు చేశారు. డబ్బు విచ్చలవిడిగా ఖర్చు పెట్టేశారు. ఈలోగా కోవిడ్ రావడంతో వ్యాపారం కాస్త దివాళా తీసింది. వ్యాపారాల కోసం చేసిన అప్పులు పెరిగిపోయాయి. ఈ క్రమంలో భార్యా భర్తల మధ్య విభేదాలు మొదలయ్యాయి. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. వ్యాపారం కోసం ఆమెకు అప్పులిచ్చిన కాల్ మనీ బ్యాచ్ గత ఏడాది జూన్‌లో డబ్బు కోసం ఓ కొత్త పథకం చెప్పి ఆమెను ఒప్పించారు.




విజయవాడలో ఆర్గనైజ్డ్ నేరాలకు పాల్పడుతున్న ముఠాలు కొంత కాలంగా పెళ్లిళ్ల పేరుతో మోసాలకు పాల్పడుతున్నాయి.నల్గొండ జిల్లాలో సంపన్న కుటుంబానికి చెందిన ఓ యువకుడికి 30 దాటినా పెళ్లి కావడం లేదు. ఆంధ్రా, తెలంగాణలో ఎక్కడ అమ్మాయి ఉన్నా ఎదురు కట్నం ఇచ్చి చేసుకుంటానని బ్రోకర్లకు చెప్పాడు. సంబంధం కుదిరిస్తే రూ.5లక్షల కమిషన్ ఆఫర్ చేశాడు.అది కాస్త విజయవాడలో ఆర్థిక నేరాలకు పాల్పడే ముఠాకు చేరింది. దీంతో అప్పుల పాలైన విజయవాడకు చెందిన వివాహితను పెళ్లి డ్రామాకు ఒప్పించారు. పెళ్లి చేసుకుని ఏదొక సాకు చెప్పి వచ్చేస్తే లక్షన్నర ఇస్తామని యువతిని ప్రలోభ పెట్టారు. ఆర్థిక ఇబ్బందులు తీరుతాయని వారి ప్రతిపాదనకు యువతి సై అంది.గత ఏడాది విజయవాడలోనే పెళ్లి చూపులు కూడా ఏర్పాటు చేశారు. నల్గొండ యువకుడు తన బంధువులతో కలిసి రావడం, యువతి నచ్చడంతో పెళ్లికి సై అన్నాడు. యువతికి తల్లిదండ్రులు లేరని చెప్పడంతో ఎగిరి గంతేశాడు. గత ఏడాది జూన్‌లో నల్గొండలో అంగరంగ వైభవంగా పెళ్లి జరిగింది. పెళ్లైన రెండు మూడు రోజులకు యువతి తనకు అప్పులు ఉన్నాయని చెప్పడంతో వాటిని తాను తీరుస్తానని చెప్పి రూ.7లక్షలు ఆమెకు ఇచ్చాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు యువతి హైదరాబాద్ వెళ్లిపోయింది.హైదరాబాద్ వెళ్లిన యువతి తిరిగి నల్గొండలో ఉంటున్న భర్త దగ్గరకు రాక పోవడంతో అతను అనుమానించి ఆరా తీశాడు. దీంతో ఆమెకు అప్పటికే పెళ్లై నాలుగేళ్ల కుమార్తె కూడా ఉందని, భర్తకు దూరంగా ఉంటున్నట్టు తెలియడంతో తనతో కాపురానికి రావాలని ఆమెను ఒత్తిడి చేశాడు. నల్గొండ యువకుడి దగ్గర లక్షలు వసూలు చేసిన యువతి ఆ తర్వాత మరో యువకుడు పరిచయం అయ్యాడు. విశాఖ నుంచి గంజాయి రవాణా చేస్తే మంచి కమిషన్ ఇస్తానని ఆఫర్ చేశాడు. ఈ క్రమంలో గంజాయి రవాణా చేస్తూ కొద్ది నెలల క్రితం విశాఖ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిరది. దీంతో రెండు నెలలు జైల్లో ఉండాల్సి వచ్చింది .ఈ క్రమంలో ఆ యువతి కోసం ఆమె మొదటి భర్త, రెండో భర్త వెదుకులాట ప్రారంభించారు. ఈలోగా ఆమెకు అప్పులిచ్చిన కాల్‌మనీ ముఠా బెయిల్‌పై ఆమెను బయటకు తీసుకొచ్చింది .ఈ క్రమంలో యువతి చేతిలో మోసపోయిన నల్గొండ యువకుడు పెళ్లి సంబంధం తీసుకొచ్చిన మధ్యవర్తుల్ని నిలదీయడంతో కొత్త డ్రామా మొదలైంది. మరోవైపు యువతి మొదటి భర్త తన భార్యను ఈ కేసు నుంచి కాపాడాలంటూ న్యాయవాదుల్ని ఆశ్రయించాడు. ఈ క్రమంలో యువతి వెనుక డ్రామా నడిపిన ముఠా ఇదే తరహాలో పెళ్లి కాని యువకుల్ని మోసం చేస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది.పెళ్లి కోసం తీవ్ర ప్రయత్నాలు చేసే వారిని గుర్తించి పెళ్లి తంతు నడిపించడం ఆ తర్వాత ఏదొక వంకతో గొడవ పెట్టుకుని అందిన కాడికి తీసుకుని పారిపోవడం చేస్తున్నట్టు గుర్తించారు. పెళ్లి కాకపోతే ఊళ్లో పరువు పోతుందని ముందు, వెనుక ఆరా తీయకుండా పెళ్లిళ్లు చేసుకుంటే ఆ తర్వాత పోలీసులు, కోర్టులు చుట్టూ తిరగాల్సి రావొచ్చు.

## భద్రాద్రి అధ్యయనోత్సవాలకు ఏర్పాట్లు

**ఖమ్మం, ప్రభాతసూర్యుడు:**

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయం బ్రహ్మో?త్సవాలకు సిద్ధమవుతోంది. ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు శ్రీరామ నవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉత్సవాల వివరాలను ఆలయ ఈవో రమాదేవి విడుదల చేశారు. ఈ నెల 30న ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం, అంకురార్పణ నిర్వహించనున్నట్లు వెల్లడిరచారు. అదేరోజు కల్పవృక్ష వాహనంలో స్వామివారికి ప్రత్యేక సేవ నిర్వహిస్తారు.మార్చి 31న తిరువీధి సేవ, ఏప్రిల్ 1న కూడా తిరువీధి సేవ కొనసాగిస్తామన్నారు. ఏప్రిల్ 2న గరుడ పట లేఖనం, 3న గరుడాధివాసం, 4న అగ్నిప్రతిష్ఠ, భేరీపూజ, దేవతాహ్వానం, హనుమంత వాహన సేవ ఉంటుందని ఈవో రమాదేవి చెప్పారు. 5న ఎదుర్కోలు వేడుక నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా మిథిలా మండపంలో కన్నుల పండువగా సీతారామ కల్యాణం ఉంటుందని అన్నారు. అదే రోజున భక్తులు శ్రీరామ దీక్షలు తీసుకుంటారన్నారు. ఇక కల్యాణం మరుసటి రోజు అంటే 7న మహా పట్టాభిషేకం, రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 8న సదస్యం, 9న తెప్పోత్సవం, చోరోత్సవం, 10న ఊంజల్ సేవ, 11న వసంతోత్సవం, 12న చక్రతీర్థం, పుష్పయాగంతో రామయ్య బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి పలుకనున్నట్లు ఈవో రమాదేవి వెల్లడిరచారు.రామయ్య బ్రహ్మో?త్సవాల నేపథ్యంలో మార్చి నెల 30నుంచి



ఏప్రిల్ 12 వరకు నిత్య కల్యాణాలు ఉండవని ఈవో రమాదేవి ప్రకటించారు. మార్చి 30 నుంచి వచ్చే నెల 21 వరకు స్వామివారికి పవళింపు సేవలు కూడా ఉండవన్నారు. మే 3న భక్తులు శ్రీరామ దీక్షలను విరమిస్తారని చెప్పారు. అదే రోజున రథోత్సవం నిర్వహించున్నట్లు తెలిపారు. మే 4న సీతారామ పట్టాభిషేకం ఉంటుందని.. బ్రహ్మోత్సవాల తరుణంలో సంధ్యా హారతి వేడుక కూడా ఉండదన్నారు. ప్రతి రోజు తిరువీధి సేవలు ఉంటాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆలయ పరిసరాల్లో 3.78 లక్షల ఎస్ఎఫ్‌టీ సామర్థ్యంతో తాత్కాలిక వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఏడు చోట్ల 60 తలంబ్రాల కౌంటర్లు, 5 చోట్ల 19 ప్రసాదాల కౌంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 2 వేల మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈవో వెల్లడిరచారు.




## సమ్మర్ అంతా 'సన్ డే' స్

భాస్కరుడు బెంబేలెత్తిస్తున్నాడు?! బయటకొచ్చారా? మాడు పగిలిపోద్ది అంటూ డేంజర్ బెల్స్ మోగిస్తున్నాడు. కాదుకూడదని బయట అడుగుపెడితే? సుర్రు సుమ్మైపోద్దంటూ ఉదయం తొమ్మిది గంటల నుంచే చుక్కలు చూపిస్తున్నాడు. సాయంత్రమైనా భూమి సెగలు పొగలు కక్కుతూనే ఉంది. మే నెల వచ్చిందా? అని చూస్తే, క్యాలెండర్ మార్చి కూడా దాటలేదు. ఫిబ్రవరి నుంచి మొదటి నుంచే ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఇక ఈ నెల మొదటి వారం నుంచే వేడి పెరుగుతోంది. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడే ఈ రేంజ్ లో ఎండలు ముదిరితే.. ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.తెలుగు రాష్ట్రాలు నిప్పుల గుండంగా మారిపోయాయి. తెలంగాణలో మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకుపైగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతోపాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉంది.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ముఖ్యంగా కేరళలో అతినీలలోహిత కిరణాలు తీవ్రత తీవ్రరూపం దాల్చాయి. వాతావరణ కాలుష్యం, ఓజోను పొరకు రంధ్రాలు తదితర కారణాలతో యూవీ ఇండెక్స్ 'అత్యంత ప్రమాదకర కేటగిరీ'లోకి చేరింది. దీంతో కేరళలోని పలు జిల్లాలో ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఆ జిల్లాలో అతినీలలోహిత కిరణాలు అధికస్థాయిలో ఉన్నట్లు గుర్తించడంతో ఈ నిర్ణయం తీసుకుంది. పలు ప్రాంతాల్లో ఇది 11 పాయింట్లుగా నమోదైంది. '11' దాటితే అత్యంత ప్రమాదకర కేటగిరీలోకి చేరినట్లు లెక్క. యూవీ కిరణాల తీవ్రత పెరిగే కొద్దీ ఓజోన్ పొర మందం తగ్గుతుంది. మనుషుల్లో చర్మ సంబంధిత సమస్యలు, కళ్ల రుగ్మతలకు కారణమవుతాయి. చర్మ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్రజలు అతినీలలోహిత కిరణాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దీని ప్రభావం ఉంటుందని తెలిపింది. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, మత్స్యకారులు, వాహనదారులు, పర్యాటకులు, చర్మ, కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు నేరుగా అతినీలలోహిత కిరణాల బారినపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, బయటికి వెళ్లేటప్పుడు నూలు దుస్తులు, గొడుగులు, టోపీలు, కంటి అద్దాలు వంటివి ధరించాలని సూచించింది.





## మేము వ్యతిరేకించేది హిందీని కాదు

### మోదీ ఇతర భాషలను బలవంతంగా రుద్దే విధానాన్ని : డీఎంకే ప్రతినిధి డాక్టర్ సయ్యద్ హాఫీజుల్లా


తమిళనాడు ఎప్పుడూ హిందీని వ్యతిరేకించినట్టు కాదని, మేము వ్యతిరేకించేది ప్రజలపై హిందీ లేదా మరే ఇతర భాషను బలవంతంగా రుద్దొద్దని డాక్టర్ హాఫీజుల్లా అన్నారు. తమిళనాడు సుదీర్ఘ కాలంగా హిందీకి బలవంతపు ప్రాధాన్యత ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో భాషా విధానం, విద్యలో ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతను ప్రోత్సహించేందుకు డీఎంకే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా కేంద్రం హిందీని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తోందని, అయితే తాము దీన్ని నిరంతరం వ్యతిరేకిస్తున్నామని ఆయన చెప్పారు. హిందీని స్వేచ్ఛగా నేర్చుకోవాలనుకునే వారికి ఎలాంటి అభ్యంతరం లేదని, ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ క్రమంలో తమిళనాడు భాషా విధానంపై పవన్ కల్యాణ్‌కు సరైన అవగాహన లేనట్లు ఉందన్నారు. తమిళ సినిమాలు హిందీలోకి డబ్ చేయడం వాణిజ్య ప్రయోజనాల కోసం మాత్రమేనని డీఎంకే నాయకులు అన్నారు. మూవీలు డబ్బింగ్ చేయడం ఒక వ్యాపార నిర్ణయం. కానీ భాషా విధానం ఒక సామాజిక, రాజకీయ అంశం. వీటిని కలిపి చూడటం తగదని హాఫీజుల్లా స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇష్టంతో హిందీ నేర్చుకోవాలనుకుంటే వారికి ఎలాంటి అడ్డంకులు లేవన్నారు. కానీ, ప్రభుత్వం అనుసరించాల్సిన భాషా విధానం వేరుగా ఉంటుందని డీఎంకే తెలిపింది. సీనియర్ డీఎంకే నాయకుడు టికెఎస్ ఎలంగోవన్ మాట్లాడుతూ తమిళనాడు భాషా విధానం చాలా కాలంగా స్థిరంగా ఉందని చెప్పారు. 1938 నుంచే తమిళనాడు హిందీకి వ్యతిరేకంగా పోరాడుతోంది. 1968లో ద్విభాషా విధానం అమలులోకి వచ్చింది. పవన్ కల్యాణ్ అప్పటికీ జన్మించలేదు కూడా. తమిళనాడు భాషా విధానంపై ఆయనకు అవగాహన ఉండకపోవచ్చని ఎలంగోవన్ వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ ఇటీవల తమిళనాడు రాజకీయ నాయకులపై విమర్శిస్తూ, తమిళ సినిమాలు వాణిజ్య ప్రయోజనాల కోసం హిందీలోకి డబ్ చేయించుకోవడం అర్థం అయితే, అదే హిందీని వ్యతిరేకించడమంటే ఏంటని ప్రశ్నించారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంతో డీఎంకే, ఇతర తమిళ రాజకీయ నేతలు తీవ్రంగా స్పందించారు.

16.03.2025 ఆదివారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

# మురికి కాలువల్లోకి మిషన్ భగీరథ నీళ్లు

- లీకులు సరి చేయరు... మరమ్మతుల ఊసు లేదు
- సిబ్బంది నిర్లక్ష్యం అధికారుల పట్టింపు లేని తనం
- రోజు గంటల తరబడి వేల లీటర్లు నీరు వృధా
- నీటి వృధా అరికట్టకపోతే వేసవి కష్టాలు తప్పవు
- జిల్లా కేంద్రంలో ఎక్కడైనా ఇదే కథ

**పెద్దపల్లి, ప్రభాతసూర్యుడు:**





మంచి లక్ష్యంతో ప్రతిష్టత్మాకంగా మొదలైన మిషన్ భగీరథ ఇంటింటికి నల్లా నీరు పెద్దపల్లి జిల్లాతో పాటు పెద్దపల్లిలో నిర్వహణ లోపం, అసంపూర్తి పనులు, కాంట్రాక్టర్ల అవినీతి, అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యంతో ఇప్పటికి అబాసు పాలవుతూనే ఉన్నది. పెద్దపల్లి పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా, పర్యవేక్షణ అధికారం మున్సిపల్ కమిషనర్ అధీనం లో ఉన్నది. మున్సిపల్ లో 36 వార్డులు ఉండగా నీటి సరఫరా నీటి సరఫరాను ప్రతి వార్డులోని ఆయా గల్లీలకు రోజు వారి పద్ధతిలో వదులుతున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా, అసలు సమస్య నిత్యం కొన్ని వేల లీటర్లు వృధాగా పోతూనే ఉన్నాయి. కాంట్రాక్టర్లు పంపుల బిగింపు సరిగా చేయక పోవడం, దానికి తోడు నీటి అవసరం లేని వాళ్ళకు కూడా పైపులు బిగించారు. దీంతో పలు వార్డుల్లో ప్రజలు నీటి లీకేజి సమస్యలతో ఇబ్బందులు పడుతుండగా, నీటి అవసరం లేని వాళ్ళు మాత్రం సదరు భగీరథ మంచినీటిని మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంక్ ల్లోకి వదిలి పెడుతున్నారు. దీంతో పలు వార్డుల్లో రోజు కొన్ని వేల లీటర్లు మంచి నీరు వృధాగా పోతున్నాయి. ఇక నీటిని వదిలే సిబ్బంది సమయ పాలన లేకపోవడం మరి దారుణం. నీటిని వదిలితే సుమారు రెండు గంటల వరకు కూడా నీరు వృధాగా పోతున్నా పట్టించుకోరు. తమ డ్యూటీ వదలడం, నిలిపి వేయడం మాత్రమే అంటున్నారు. అధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉన్నా వారి జాడ ఎక్కడ కానరావడం లేదు. ఇలా ప్రతి నిత్యం 36 వార్డుల్లో కొన్ని వేల లీటర్లు నీరు వృధాగా పోతున్నా నివారణ చర్యలు శూన్యం. అసలే ఎండా కాలం ఇంకా రెండు నెలలు బానుని తీవ్రత పెరుగు తున్నది. నీటి కష్టాలు కొన్ని ప్రాంతాల్లో ప్రారంభమైనా, ఇక్కడి మున్సిపల్ అధికారులకు మాత్రం విధి నిర్వహణ మరిచిపోయినట్లు ఉన్నారు. దీనికి తోడు ప్రతి వార్డులో నీటి లికేజీలు దర్శనమిస్తున్నాయి. అక్కడక్కడ మరమ్మతులు చేసినా అవి లాంటి ఫలితాలు ఇవ్వకపోగా భారీ ఎత్తున నీటి లీకేజిలతో చిన్నపాటి కాలువలు తలపిస్తున్నాయి. ప్రతినిత్యం పట్టణంలో తిరిగే అధికారులకు ఈ దృశ్యాలు ఎందుకు కనిపించడం లేదో అర్థం కానీ ప్రశ్న. జిల్లా అధికారుల సమీక్షలు కూడా వీరి నిర్లక్ష్యంతో వృధా ప్రయాసే అవుతున్నది. పట్టణంలోని అమర్ నగర్, సుభాష్ నగర్, జెండా చౌరస్తా గల్లీ, తెనుగువాడ ఇలా చెప్పుకుంటూ పోతే ఏ వార్డు పరిశీలించిన ఇదే తంతు కొనసాగుతున్నది. అలాగే రోడ్డు మీద చాలా మంది భగీరథ నీరును వాహనాలు శుభ్రం చేసుకోవడం తదితర పనులకు వినియోగించుకోవడం కూడా జరుగుతున్నది. ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చేలా కొన్ని కోట్ల వ్యయంతో బృహత్తార పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంటే, అధికారుల నిర్లక్ష్యం మూలంగా వృధా అవుతున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నీటి వృధాను, లీకేజిలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు. వేసవి నీటి కష్టాలు రాకముందే మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



# నియోజకవర్గాల పునర్విభజన

## సీనియర్ నేత జానా తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భేటీ

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన పై ముందస్తుగా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని గత క్యాబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలోని అన్ని పార్టీలతో మాట్లాడాలి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుకు, సీనియర్ నేత జానారెడ్డిలకు సీఎం సూచించారు. ఆ సూచనలో భాగంగా ఇప్పటికే రాజకీయ పార్టీలకు బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో భాగంగా శనివారం సీనియర్ నేత జానారెడ్డి తో వారి నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాజకీయాలకు అతీతంగా, అన్ని పార్టీల నాయకులతో సంప్రదించి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని ఇరువురు చర్చించారు.

ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయడంలో భాగంగా శనివారమే అన్ని పార్టీల నాయకులతో ఫోన్లో మాట్లాడి .. ఎవరికి ఇబ్బంది లేని వేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లేదా పూలే ప్రజా భవన్ అనే అంశాలు వారితో చర్చించి ఖరారు చేయాలని నిర్ణయించారు.



# పల్లా రాజేశ్వర్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

శనివారం నాడు) అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాకతీయ ఉత్సవాల కోసం రూ.2 కోట్లు కేటాయించింది. అప్పట్లో మీ పార్టీ ఈ మొత్తాన్ని పెంచాలని డిమాండ్ చేసింది. తీరా అధికారంలోకి వచ్చాకా మీరేం చేశారని ప్రశ్నించారు. 2014 నుంచి 2023 వరకు ఒక్కసారి కూడా కాకతీయ ఉత్సవాలను నిర్వహించలేదు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ విఫలమైంది. తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడే బాధ్యతను మా ప్రభుత్వం తీసుకుంటుంది. అనుభవం కలిగిన వ సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి అసత్యాలు మాట్లాడకుండా... రాష్ట్రాభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు.

# కోట్లు ఖర్చు పెడుతున్నా... జాడ ఏదీ

**మహబూబ్ నగర్, ప్రభాతసూర్యుడు:**



శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ ప్రమాదంలో కార్మికుల జాడ తెలుసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతదేహల కోసం రెస్క్యూ ఆపరేషన్ నేటికి 21వ రోజుకు చేరుకుంది. ఏడుగురు మృతదేహాలను వెతికేందుకు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. ప్రభుత్వం రోజుకు రెస్క్యూ ఆపరేషన్ కు వినియోగించే రోబోల కోసం నాలుగు కోట్ల రూపాయలు వ్యయం చేస్తుంది. కేరళ నుంచి కడావర్ డాగ్స్ ను తెప్పించడం నుంచి రోబోలను తెప్పించి అన్వేషణ చేస్తున్నారు. మట్టి, బురద తవ్వకాలకు ఆటంకంగా మారింది. సొరంగంలో రెండు రోబోలు పనిచేస్తున్నాయి. కడావర్ డాగ్స్ గుర్తించిన డీ2, డీ1 పాయింట్లమధ్య పన్నెండు మీటర్ల దూరం ఉందని సహాయక బృందాలుత ?లిపాయి. ఈ ప్రాంతంలోనే టీబీఎం మిషన్ కూలిపోయింది. పైకప్పు విరిగిపడిరది. ఈ ప్రాంతంలోనే మృతదేహాలు ఉంటాయని కడావర్ డాగ్స్ గుర్తించడంతో అక్కడ తవ్వకాలు జరిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. టీబీఎం మిషన్ ను కట్ చేస్తున్నారు. ఆ శిధిలాలను తొలగించి బయటకు తీసుకు రావడం కూడా కష్టంగా మారడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడిరది దీంతో పాటు కార్మికుల మృతదేహాలున్న చోట మాత్రం ప్రమాదకరమైన పరిస్థితులున్నాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అక్కడకు వెళ్లాలంటే రిస్క్ తో కూడుకున్న వ్యవహారమని అంటున్నారు. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నామని, అక్కడ హోల్ లో స్పేస్ లో ఖాళీగా ఉన్న ప్రదేశంలోనే కార్మికుల మృతదేహాలున్నట్లు అంచనాకు వచ్చిన సహాయక బృందాలు అక్కడకు వెళ్లేందుకు రెండు రోబోలను ఉపయోగిస్తున్నాయి. షిఫ్ట్ లలో నిరంతరం పన్నెండు సహాయక బృందాలు పనిచేస్తున్నప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో తదుపరి చర్యలపై చర్చలు జరుపుతున్నారు.ప్రధానంగా.. కేరళ కెడావర్ డాగ్స్ గుర్తించిన డీ`1, డీ`2 ప్రాంతాల్లో తవ్వకాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే.. మాన్యువల్ డిగ్గింగ్ కు బదులుగా అటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోలను వాడుతున్నారు. ఈ రోబో మోడ్రన్ టెక్నాలజీతో టన్నెల్ లోపల డిగ్గింగ్ ప్రక్రియ నిర్వహించనుంది.డిగ్గింగ్ ప్రక్రియలో ఏర్పడే మట్టిని వేగంగా బయటకు తీయడానికి సహాయపడతాయి. గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురదతో కూడిన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా తరలించనున్నారు అధికారులు. ఈ అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోకు అనుసంధానంగా ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగిస్తున్నారు. 30 హార్స్ పవర్ సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ పంపు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మెషిన్లను కూడా టన్నెల్ లోపలికి పంపారు. ఈ యంత్రాలు మట్టిని త్వరగా తొలగించేందుకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. మరోవైపు.. సహాయక చర్యలకు అడ్డుగా నిలిచిన టీబీఎం వెనక భాగాన్ని గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లు, అల్ట్రా థర్మల్ కట్టర్లో కత్తిరించి ఎప్పటికప్పుడు ఆ భాగాన్ని లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపుతున్నారు.ఇక.. ఫిబ్రవరి 22న టన్నెల్ లో ప్రమాదం జరగ్గా 8 మంది చిక్కుకుపోయారు. 16వ రోజున టన్నల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్ గురు ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. పార్థివ దేహాన్ని పంజాబ్లోని వారి కుటుంబ సభ్యులకు సైతం అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్ కంటిన్యూ అవుతోంది. ఏడుగురి కార్మికుల జాడ కనిపెట్టేందుకు ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 12 రకాల సహాయక బృందాలు నిత్యం శ్రమిస్తూనే ఉన్నాయి.



# జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తువేయండి

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని బీఆర్ఎస్ శాసనసభా పక్షం స్పీకర్ ని కోరింది. స్పీకర్ పట్ల సీనియర్ శాసన సభ్యుడైన జగదీశ్ రెడ్డి అమర్యాదగా ప్రవర్తించలేదు. సస్పెన్షన్ పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం కానీ, బీఆర్ఎస్ పార్టీ తరపున వివరణ కానీ, సస్పెన్షన్కు గురైన సభ్యుడు జగదీశ్ రెడ్డి వివరణ తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుంది. సస్పెన్షన్ పై నిర్ణయాన్ని పునర్ పరిశీలించి సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ కి బీఆర్ఎస్ శాసనసభ పక్షం విజ్ఞప్తి చేసింది. స్పీకర్ ను కలిసిన వారిలో హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాధవరం కృష్ణారావు, వివేకానంద, గంగుల కమలాకర్, సుధీర్ రెడ్డి వున్నారు.



# బీజేపీ ఎమ్మెల్సీల ప్రత్యేక పూజలు

**శనివారం ఉదయం భాగ్యలక్ష్మి ఆలయం, చార్మినార్, హైదరాబాద్ వద్ద నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు అంజి రెడ్డి, కొమరయ్య ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నేతలు చింతల రామచంద్ర రెడ్డి, బొపూ ప్రభాకర్, బొ. రామచందర్ రావు, పాయల్ శంకర్, వెంకట్ రమణ రెడ్డి తదితరులు హజరయ్యారు**

# పారిశుద్ధ్యం, స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు రావాలి

- ప్రజల్లో చైతన్యం కోసం మంగళగిరి నియోజకవర్గంలో డోర్ టూ డోర్ ప్రచారం
- స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్ గా తీర్చిదిద్దుతాం
- మంగళగిరిలోని ఎకో పార్క్ లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్
- పార్క్ లో చెత్తను శుభ్రం చేసిన మంత్రి
- పారిశుద్ధ్య కార్మికుడితో ముఖాముఖి, ఘనంగా సత్కరించిన మంత్రి

**మంగళగిరి, ప్రభాతసూర్యుడు:**



పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్ లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్క్ లో చెత్తను శుభ్రంచేసి స్వయంగా చెత్తకుండీలో వేశారు.

**పారిశుద్ధ్య కార్మికుడితో మంత్రి ముఖాముఖి**

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్.నాగార్జునతో మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు, ఎక్కడ పనిచేస్తున్నారని మంత్రి ప్రశ్నించగా.. తాను మంగళగిరి 16వ వార్డులో నివాసం ఉంటున్నానని, 15 ఏళ్ల నుంచి పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాని అతడు తెలిపాడు. ఎంతమంది పిల్లలు, ఎక్కడ చదువుతున్నారని అడగగా... తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని.. అమ్మాయి పదో తరగతి, అబ్బాయి తొమ్మిదో తరగతి చదువుతున్నారని, ఇద్దరినీ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో చదివిస్తున్నానని చెప్పాడు. ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని, మధ్యాహ్న భోజనం కూడా బాగా పెడుతున్నారని చెప్పాడు. మంత్రి స్పందిస్తూ.. ప్రభుత్వ పాఠశాలలను ఇంకా మెరుగుపర్చాల్సి ఉందని, మధ్యాహ్న భోజన పథకంలో మెనూ కూడా మార్చామని ఈ సందర్భంగా చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏవిధంగా ఉందని, చెత్తకుండీలు ఉన్నాయా అని అడగగా.. చేతికి వేసుకునే గ్లోవ్స్ మరింత మందంగా ఉండాలని సూచించాడు. ఎకో పార్క్ లో ఇంకా ఏమేం చేస్తే బాగుంటుందని మంత్రి అడగగా.. ప్రతి ఆదివారం పిల్లలు పెద్దఎత్తున పార్క్ కు వస్తున్నారని, వాకర్స్ ఆనందంగా ఉన్నారని సమాధానం ఇచ్చాడు. పిల్లలు బాగా చదవాలని, వారు ఎదిగేలోగా మంగళగిరి బాగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.

**స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు తీసుకురావాలి**

పారిశుద్ధ కార్మికులు ప్రజలంతా నిద్రకు ఉపక్రమించి తర్వాత వారు మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారని మంత్రి ప్రశంసించారు. మంగళగిని పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు. మంగళగిరి ఎకో పార్క్ బాగుందని, మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాలి. అందుకే కూటమి ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోంది. స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్ గా తీర్చిదిద్దుతాం. అందుకు కావాల్సిన చర్యలు చేపడతాం. ప్రజలకు కూడా బాధ్యత పెడితే పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు తెలుస్తాయి. అప్పుడు రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త వేయరు. ఇతర దేశాలకు వెళ్లినప్పుడు ఎక్కడా చెత్తవేయం. ఇక్కడ మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తాం. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. మంగళగిరి లో భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్, గ్యాస్, పవర్ అందుబాటులోకి వస్తే చాలా వరకు సమస్యలు తీరిపోతాయి. చెరువుల ఆధునీకరణకు దాదాపు రూ.3కోట్లు వెచ్చిస్తున్నాం. పారిశుద్ధ్యం నిర్వహణలో మంగళగిరిని నెం.1 నిలబెడతామని అన్నారు.

ముఖాముఖి అనంతరం పారిశుద్ధ్య కార్మికుడు నాగార్జునను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఎకో పార్క్ లో వాకింగ్ చేసే మంగళగిరివాసులకు సొంత నిధులు రూ.5 లక్షలు వెచ్చించి ఉచిత ప్రవేశం కల్పించిన మంత్రి నారా లోకేష్ ను నేచర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి `తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.



# పటాన్ చెరు మండలం ముత్తంగి లో గంజాయి చాక్లెట్ల పట్టివేత

**సంగారెడ్డి, ప్రభాతసూర్యుడు:**



ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి చాక్లెట్స్ ను అమ్ముతున్నాడనే సమాచారంతో మెదక్ డివిజన్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఆకస్మిక దాడి చేసారు. 84 గంజాయి చాక్లెట్లు ( 465 గ్రాముల) స్వాధీనం చేసుకున్నారు. `బీహార్ రాష్ట్రానికి చెందిన నితీశ్ కుమార్ (25) ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఓఆర్ఆర్ పక్కన ఉన్న సిల్వర్ బావర్చి హోటల్ లో రాత్రి వేళ వాచ్ మెన్ గా పనిచేస్తూ బీహార్ లో తక్కువ ధరకు చాక్లెట్లు కొనుగోలు చేసి ఇక్కడ వారికి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు అధికారులు వెల్లడిరచారు.



## చిలుకూరులో వెయ్యేలనాటి శిల్పాలను పరిరక్షించాలి

చిలుకూరు, ప్రభాత సూర్యుడు:

మండల కేంద్రం చిలుకూరులో చెన్నకేశవ ఆలయంలో పురాతన విగ్రహాలను ఉన్నాయని వాటిని పరిరక్షించాలని పురావస్తు పరిశోధకుడు ప్లీజ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివ నాగిరెడ్డి అన్నారు. శనివారం చిలుకూరు లోని చెన్నకేశవ ఆలయంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో పురాతన విగ్రహాలను పదిల పరచాలని సూచించారు. ఆలయంలో గరుడ స్తంభం పై క్రీస్తు శకం 1245 సంవత్సరం శాసనంలో కాకతీయ గణపతి దేవుని మంత్రి మంచన, అలాగే ఆలయంలో 40 అడుగుల ఎత్తు మూడు అడుగుల వెడల్పు గల నల్ల శాసనపు రాతిలో చెక్కిన చెన్నకేశవ ని శిల్పాలు ఉన్నాయని తెలిపారు. చరిత్ర కలిగిన వీటిని భద్రపరిచి భావితరాలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సిరికొండ అనంత కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.




## కుష్టు వ్యాధిగ్రస్తులను వివక్షతో చూడొద్దు

- తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డి
- రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణి

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :

నేటి ఆధునిక సమాజంలో కుష్టు వ్యాధిగ్రస్తులు నేటికీ వివక్షకు గురవుతున్నారని పెద్ద అంబర్ మున్సిపాలిటీ 4వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డి అన్నారు. పెద్ద అంబర్ పేట్ లోని హిందు మిత్ర యువజన సంఘంలో రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి ఒక రోగ మాత్రమేనని, సాధారణ వ్యాధుల మాదిరిగానే సకాలంలో కుష్టు రోగాన్ని గుర్తిస్తే మందులతో నయమవుతుంది తెలిపారు. కుష్ఠ రోగులను చిన్నచూపు చూసి వివక్ష చూపరాదని అన్నారు. కుష్ఠ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు పోరాడాలని సూచించారు. అనంతరం లెప్రసీ జెడి జాన్ బాబు, ట్రస్ట్ డైరెక్టర్ రవిలతో కలిసి 550 మంది లెప్రసీ కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ స్లాప్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రమేష్, హిందుమిత్ర సంఘం అధ్యక్షుడు రాజు, రఘు మరియు లెప్రసీ కుటుంబాలు పాల్గొన్నారు.

## నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సతీష్

చిలుకూరు, ప్రభాత సూర్యుడు:



మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన బూర సతీష్ నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచాడు. గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించి సూర్యాపేట కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగం చేస్తూనే గ్రూప్2 లో206, గ్రూప్ 3లో318 ర్యాంకు సాధించాడు. వీటితోపాటు 2023లో రైల్వేలో కూడా ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన సతీష్ పదవ తరగతి వరకు నారాయణపురం జిల్లా ఉన్నత పాఠశాల లో చదివాడు. ఇంటర్మీడియట్ వాగ్దేవి కాలేజీ కోదాడలో చదివాడు. ఇంజనీరింగ్ అనురా కాలేజీలో 2020లో పూర్తి చేశాడు. నాటినుండి నేటి వరకు ఉద్యోగ ప్రయత్నం చేస్తూ నాలుగు ఉద్యోగాలు సాధించాడు. ఉద్యోగ సాధనలో తల్లిదండ్రుల కృషి చాలా ఉన్నదని అన్నాడు. ఈ సందర్భంగా సతీష్ ను మాజీ ఎంపీటీసీ మండవ మధు శైలజ, గ్రామ పెద్దలు ,యువకులు అభినందించారు.



## అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

హయత్ నగర్ ప్రభాత సూర్యుడు

అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను హయత్ నగర్ పోలీసులు అరెస్ట్ చేసారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తొర్రూరు గ్రామంలో బంజారా కాలనీకి చెందిన మెగావత్ శ్రీను (35), కనావత్ రాము (44)లు అక్రమంగా 7 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అక్రమంగా బియ్యాన్ని రవాణా చేస్తున్న నిందితులిద్దరిని అదుపులోకి తీసుకొని, ఆటోను సీజ్ చేసారు. ఈ మేరకు హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసారు.

# ఆచరణకు సాధ్యంకాని మోసపూరిత బడ్జెట్

- మా పథకాలకే పేర్లుమార్చారు
- మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి

చెన్నై, ప్రభాత సూర్యుడు:





అచరణకు సాధ్యం కాని ప్రకటనలతో బడ్జెట్ అంతా మోసపూరితంగా వుందని, గతంలో తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకే కొత్తగా పేర్లు పెట్టి మసిపూసి మారేడు కాయ చేశారని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ధ్వజమెత్తారు. అసెంబ్లీలో శుక్రవారం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం అసెంబ్లీ బయట ఎడప్పాడి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి తంగం తెన్నరసు ఆచరణకు సాధ్యం కాని ప్రకటనలతో మాత్రమే బడ్జెట్ సరిపెట్టారన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ 95శాతం హామీలను నెరవేర్చినట్లు ప్రకటించారని, అయితే 40శాతం హామీలు ఇంకా అలాగే వున్నాయని విమర్శించారు. నీట్ రద్దు చేస్తామని, అందుకు సంబంధించిన రహస్యం తమ వద్ద వుందని పలు వేదికలపై ప్రకటించిన ఉపముఖ్యమంత్రి ఉదయనిధి తన మాట నిలబెట్టుకోకుండా విద్యార్థులకు ద్రోహం తలపెట్టారన్నారు. ఉపాధి హామీ పథకాన్ని 150 రోజులుగా పెంచుతామన్న హామీ ఏమైందని ఈపీఎస్ ప్రశ్నించారు.

గత 73ఏళ్ళలో రాష్ట్రప్రభుత్వం పొందిన అప్పు రూ.5లక్షల 18వేల కోట్లు మాత్రమేనని అయితే, డీఎంకే ప్రభుత్వం ఈ నాలుగేళ్ళలో రూ.3లక్షల 54వేల కోట్లు రుణం పొందిందని, దేశంలోనే అధిక రుణాలు పొందే రాష్ట్రంగా తమిళనాడు నిలిచిందని ఈపీఎస్ ఆరోపించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో వుంచుకుని రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో కొత్త పథకాలంటూ ఏమీ లేవన్నారు.

**ప్రజలను విస్మరించిన బడ్జెట్ - టీవీకే నేత విజయ్**

రాష్ట్రప్రజలను విస్మరించే విధంగా డీఎంకే ప్రభుత్వ బడ్జెట్ ఉందని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, నటుడు విజయ్ విమర్శించారు. కేవలం ప్రకటనలపైనే శ్రద్ధ చూపుతున్న డీఎంకే మోడల్ ప్రభుత్వం రహదారుల స్థితిగతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై బడ్జెట్ లో ప్రకటించలేదన్నారు. కళాశాల విద్యార్థులకు మాత్రమే లాప్‌టాప్?లు పంపిణీ చేస్తామన్న ప్రభుత్వం, ప్లస్‌వన్, ప్లస్‌టూ విద్యార్థుల గురించి ప్రస్తావించలేదన్నారు. ఎన్నికల హామీలను గాలికి వదిలి, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను ఆకట్టుకునే విధంగా ఈ బడ్జెట్ వుందని విజయ్ వ్యాఖ్యానించారు.

**ఇది ఎన్నికల బడ్జెట్... కేంద్రమంత్రి ఎల్.మురుగన్**

కేంద్రప్రభుత్వం నిధులిచ్చే పథకాలకు ముఖ్యమంత్రి స్టాలిన్ తన తండ్రి కరుణానిధి పేరు పెట్టినంత మాత్రాన అది డీఎంకే సాధించిన విజయమవుతుందా? అని కేంద్రమంత్రి ఎల్.మురుగన్ విమర్శించారు. వచ్చే సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 2026లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు అవకాశం లేనందున మధ్యంతర బడ్జెట్‌ను మాత్రమే ఈ డీఎంకే ప్రభుత్వం దాఖలు చేస్తుందని, అందువల్ల వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధిపొందానే ఏకైక దృష్టితోనే ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం ఈ బడ్జెట్‌ను రూపొందించిందన్నారు. ఈ నాలుగేళ్ళలో 57వేలకు పైగా పోస్టులను భర్తీ చేసినట్లు బడ్జెటలో ప్రకటించిన ప్రభుత్వం వచ్చే సంవత్సరం 40వేల ప్రభుత్వ పోస్టులను ఎలా భర్తీ చేస్తుందన్న వివరాలు బడ్జెట్ లో లేవని కేంద్రమంత్రి ఎల్.మురుగన్ అన్నారు.

**పసలేని బడ్జెట్ బీజేపీ ఫ్లోర్ లీడర్ నయినార్ నాగేంద్రన్**

డీఎంకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో కొత్తగా అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి లేవని, ఇదో పసలేని బడ్జెట్ అని బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ నయినార్ నాగేంద్రన్ వ్యాఖ్యానించారు. టాస్మాక్ సంస్థలో ఇటీవల తనిఖీలు నిర్వహించిన ఎన్‌ఫోర్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అందులో రూ.వెయ్యి కోట్ల మేర అవినీతి జరిగిందంటూ గురువారం ప్రకటించారని, అయితే ఎలాంటి అవినీతి జరగలేదని మంత్రి సెంథిల్‌బాలాజీ చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. ఈ అవినీతి గురించి చర్చించేందుకు అసెంబ్లీలో తమకు అవకాశం కల్పించాలంటూ స్పీకర్ అప్పావు వద్ద సావదాణ తీర్మానంకు సంబంధించి వినతిపత్రాన్ని తమ పార్టీ ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్ సమర్పించారని నాగేంద్రన్ తెలిపారు.



## విద్యార్థుల్లో నైపుణ్యాల వెలికితీసే వేదిక యువ ఉత్సవ్

**జిల్లా కేంద్రంలో నిర్వహించిన నెహ్రూ యువకేంద్ర మై భారత్**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతసూర్యుడు:

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విద్యార్థులతో పాటుగా యువతలో ఉన్న వివిధ రకాలనైపుణ్యాలు వెలికితీసే వేదికగా నెహ్రూ యువకేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్ నిలిచిందని జిల్లా విద్యాధికారి రాజేందర్ ప్రశంసించారు. జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ డ పీజీ కళాశాలలో కార్యక్రమ నిర్వాహకులైన నెహ్రూ యువకేంద్ర మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ, పంచప్రాణ్ అనే అంశాలతో ఏడు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. భారత ప్రభుత్వం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచే లక్ష్యంతో చేస్తున్న కృషిలో భాగంగా యువ ఉత్సవ్‌లో విద్యార్థులను భాగం చేస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చేపడుతున్న కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరం అని అన్నారు. యువ ఉత్సవ్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా జిల్లా విద్యాధికారి రాజేందర్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యా సంబంధమైన అంశాలతో పాటుగా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు. ఆయా నైపుణ్యాలను వెలికితీసే విధంగా నెహ్రూ యువకేంద్ర మై భారత్ యువ ఉత్సవ్ నిలిచిందని కొనియాడారు. ఏడు పోటీలలో పాల్గొన్న విజేతలకు అభినందనలు తెలిపారు. జిల్లా యువజన సంక్షేమాధికారి మల్లీశ్వరి మాట్లాడుతూ, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని ప్రశంసించారు. యువతీ యువకులు ఇలాంటి అవకాశాలు ఉపయోగించుకోవాలని సూచించారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని మాట్లాడుతూ, యువత చదువుతో పాటుగా పోటీ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం అంశాలపై సైతం దృష్టి పెట్టాలని కోరారు. విజేతలుగా నిలిచే విధంగా వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా సైన్స్ అధికారి స్వామి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ, అధ్యాపక బృందం, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లాపై భట్టి హాట్ కామెంట్స్

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:



రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించిన వారికి ఇంకా కనువిప్పు కలుగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గవర్నర్ ప్రసంగానికి దశ, దిశ లేదని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా, రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, ఇచ్చిన హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తోందని, జర్నలిస్టులపై కేసులు పెట్టిందని సభ దృష్టికి తీసుకున్నారు. అదే విధంగా, తెలంగాణ అస్తిత్వంపై దాడి జరుగుతోందని, పేర్లు మార్చడం కాదు, ప్రజల జీవితాలను మార్చాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్ర ప్రతిస్పందన చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి మరియు అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.2 లక్షల కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. జనగామ నియోజకవర్గంలో రూ.263 కోట్లు, గజ్వేల్ నియోజకవర్గంలో రూ.237 కోట్లు, సిద్దిపేట నియోజకవర్గంలో రూ.177.91 కోట్లు, సిరిసిల్లలో రూ.175 కోట్లు, నిర్మల్ నియోజకవర్గంలో రూ.202 కోట్ల రుణమాఫీ జరిగిందని వివరించారు. విద్యా శాఖలో 11 వేల ఉద్యోగాలు ఇచ్చామని, సుమారు 36 వేల మంది ఉపాధ్యాయులను బదిలీ చేశామని తెలిపారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు 12 మంది వీసీలను నియమించామని, వందేళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తొలిసారిగా దళిత వీసీని నియమించామని ప్రకటించారు.ఇప్పటికైనా పల్లా రాజేశ్వర్ రెడ్డి వాస్తవాలు మాట్లాడాలని, సభను తప్పుదారి పట్టించేలా ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయొద్దని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. ఎవరికి రుణమాఫీ అయిందో, ఆయా గ్రామ పంచాయతీల వద్ద జాబితాను ప్రదర్శించామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన కేవలం 3 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల రుణమాఫీ చేసి చూపించామని ప్రకటించారు. తాము అమలు చేస్తున్న ప్రతి పథకానికి సంబంధించి లెక్కలతో సహా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ముఖ్యంగా గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట్ లకు బీఆర్ఎస్ కంటే ఎక్కువ మేలు చేశామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. గృహజ్యోతి పథకం కింద రూ.కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. సిద్దిపేటలో ఆ పథకం కింద రూ.20.37 కోట్లు, సిరిసిల్లకు రూ.25 కోట్లు చెల్లించామని స్టేట్ మెంట్లను ప్రదర్శించారు.మహిళా జర్నలిస్ట్ రేవతి మరియు ఆమె భర్త అరెస్ట్ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీ సభలో ముందుకు తీసుకువచ్చారు. గ్రామాల్లో కరెంట్ రావడం లేదని, పంట ఎండిపోతుందని జర్నలిస్టులు ప్రశ్నించినందుకు వారిపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. మహిళా జర్నలిస్టులపై కేసులు పెట్టే దుస్థితి ఏ ప్రభుత్వంలోనూ లేదని వారు తీవ్రంగా విమర్శించారుఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, జర్నలిస్టు రేవతి అరెస్ట్‌పై స్పష్టతను అందించారు. అలాంటి వీడియోలను సమర్థిస్తున్నారంటే బీఆర్ఎస్ ఎంతటి ఫ్రస్ట్రేషన్‌లో ఉందో అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. జర్నలిస్టుల పట్ల తమకు గౌరవం ఉందని, ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ సొంత పత్రికలు లేదా సొంత టీవీలను పెట్టుకోలేదని తెలిపారు. జర్నలిస్టు రేవతికి సంబంధించిన వీడియోను చూస్తే, ఆమె ఎలాంటి భాషను ఉపయోగించారో అందరికీ స్పష్టంగా తెలుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వెంటనే జర్నలిస్టులకు మద్దతుగా మాట్లాడిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరారు.

# ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ

- సకల సమస్యలకు, చదువే సర్వరోగ నివారిణి
- మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్
- ఎల్లవేళలా మీకు అందుబాటులో పోలీస్ శాఖ
- రాబిన్ హుడ్ ఆర్మీ యన్.జి.ఓ స్నోమ్యాన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ
- హాజరైన ఆదివాసి గ్రామాల ప్రజానీకం

తాండూర్, ప్రభాతసూర్యుడు:



మనకు నిత్య జీవితంలో ఎదురయ్యే సకల సమస్యలకు చదువే సర్వరోగ నివారిణి అని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ అన్నారు. ఈ మేరకు శనివారం తాండూరు మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయితీ లోని బెజ్జల గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వారి వారి వ్యాపారాలు చూసుకుంటూనే ఆదివాసి గ్రామాల ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వచ్చిన రాబిన్ హుడ్ ఆర్మీ యన్.జి.ఓ స్నోమ్యాన్ ప్రాజెక్టు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని అభినందించారు. ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలు కల్పించినప్పటికీ మన పిల్లలను చదువుకు దూరంగా ఉంచడం సరికాదని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు. ఈ దేశ మూలవాసులు ఆదివాసులేనని ఆయన స్పష్టం చేశారు. ఆదివాసీలకు ఉన్న చరిత్ర ఎంతో చారిత్రాత్మకమైనదన్నారు. మన ఆదివాసి గూడాల నుండి చైతన్యవంతుడైన కొమరం బీమ్ ను ఆదర్శంగా తీసుకొని మన పిల్లలను ఎదగనివ్వాలన్నారు. పదవ తరగతి నుండి పై చదువులకు కూడా వసతిగృహాలు అందుబాటులో ఉన్నాయి. కనుక ఉద్యోగం వచ్చేవరకు వారిని చదవమని ప్రోత్సహించాలన్నారు. ఒక గ్రామంలో ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉ ంటే ఆ ప్రభావం ఆ గ్రామం పైన కాకుండా చుట్టుపక్కల గ్రామాల పైన కూడా పడుతుందన్నారు. భవిష్యత్తులో ఈ గ్రామాల నుండి ప్రభుత్వ ఉద్యోగులు రావాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా ఇక్కడి ఎస్ఐ, సిఐలు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ గ్రామాల్లో చదువులో రాణిస్తున్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని ఆయన సూచించారు.అంతకుముందు ఆదివాసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని వారు పోలీసులను సంప్రదించాలనిసూచించారు.ఆదివాసులు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని ,గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన పోలిసులకు తెలియజేయాలన్నారు. ప్రజలకు కేవలం శాంతిభద్రతల సమస్య కాకుండా ఇతర సమస్యలున్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి తమ సమస్యలు వివరించి నట్లయితే వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. అనంతరం రాబిన్ హుడ్ ఆర్మీ యన్.జి.ఓ మరియు స్నోమ్యాన్ వారు పంపిణీ కోసం తెచ్చిన నిత్యవసర సరుకులు ఆదివాసి గ్రామాల ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రవి కుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి,ఎస్సైలు సౌజన్య, కిరణ్ కుమార్,విజయ్,గంగారం, రాబిన్ హుడ్ ఆర్మీ యన్.జి.ఓ వాలంటరీ రమేష్, మాజీ ఎంపీటీసి సూరం రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

16.03.2025 ఆదివారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక



## సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గుడ్‌న్యూస్

### ఐపీఎల్‌లో బరిలో నితీశ్‌కుమార్ రెడ్డి
### నితీశ్‌కు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్

సన్?రైజర్స్ హైదరాబాద్?కు గుడ్?న్యూస్. యంగ్ ఆల్?రౌండర్ నితీశ్?కుమార్ రెడ్డి ఈ ఐపీఎల్?లో బరిలో దిగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటీవల ఇంగ్లాండ్?తో జరిగిన టీ20 సిరీస్?లో గాయపడ్డ నితీశ్ ప్రస్తుతం నేషనల్ క్రికెట్ అకాడమీ కోలుకుంటున్నాడు. తాజాగా అతడు పూర్తి ఫిట్?నెస్ సాధించాడు. ఈ మేరకు బీసీసీఐ నుంచి నితీశ్?కు ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో జరిగిన ఫిట్‌నెస్ టెస్ట్‌లను నితీశ్ దిగ్విజయంగా పూర్తి చేశాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. యో-యో టెస్టు కూడా పాస్ క్లియర్ చేశాడని సమాచారం. దీంతో ఐపీఎల్?లో ఆడేందుకు బీసీసీఐ నితీశ్?కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్లు తెలిసింది. ఇక త్వరలోనే నితీశ్ సన్?రైజర్స్ క్యాంప్?లో కలవనున్నాడు.? అయితే దీని గురించి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా, 2025 ఐపీఎల్? కోసం నితీశ్?ను సన్?రైజర్స్ రూ.6 కోట్లకు రిటైన్ చేసుకుంది. 2023లో ఐపీఎల్ అరంగేట్రం చేసినా, గతేడాదే నితీశ్ వెలుగులోకి వచ్చాడు. 13 ఇన్నింగ్స్?లో 303 పరుగులు బాది సత్తా చాటాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక బంతితోనూ రాణించి 3 వికెట్లు తీశాడు. ఈ క్రమంలో సన్?రైజర్స్?కు కీలక ప్లేయర్‌గా మారిపోయాడు.

## నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకున్నా

### భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి



భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం టీమ్ ఇండియాలో సుపరిచితమైన పేరు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం యశస్వి జైస్వాల్ స్థానంలో చివరి నిమిషంలో అతన్ని జట్టులోకి తీసుకున్నారు. జట్టులోకి వచ్చినందుకు అతను సెలెక్టర్లు , కెప్టెన్ రోహిత్ శర్మ నుండి విమర్శలను కూడా ఎదుర్కొన్నాడు. అయితే, అతను ఆటతీరుతో అందర్నీ ఆకట్టుకున్నాడు. జట్టు టైటిల్ గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. 2021 టీ20 ప్రపంచ కప్ నుంచి టీమిండియా ముందుగానే నిష్క్రమించిన తర్వాత తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని అతను వెల్లడిరచిన షాకింగ్ విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఈ సమయంలో అతను తన జీవితంలోని కొన్ని కఠినమైన అనుభవాలను పంచుకున్నాడు. టోర్నమెంట్ నుంచి భారత్ నిష్క్రమించిన తర్వాత, భారతదేశానికి తిరిగి రావద్దని తనను హెచ్చరించారని, చెన్నైలోని తన ఇంట్లో వారిని కూడా బెదిరించినట్లు వరుణ్ వెల్లడిరచాడు. 'ఇది నాకు చెడ్డ సమయం' అని వరుణ్ ఒక యూట్యూబ్ షోలో ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. ప్రపంచ కప్‌కు ఎంపిక కావడానికి నేను న్యాయం చేయలేకపోతున్నానని భావించి నేను నిరాశకు గురయ్యాను. నేను ఒక్క వికెట్ కూడా తీయలేకపోయానని బాధపడ్డాను. ఆ తర్వాత మూడు సంవత్సరాలు నన్ను ఎంపిక చేయలేదు. కాబట్టి, నా అరంగేట్రం కంటే జట్టులోకి తిరిగి వచ్చే మార్గం చాలా కష్టమని నేను భావిస్తున్నాను. 2021 %ు%20 ప్రపంచ కప్ తర్వాత జట్టు నుండి తొలగించిన తర్వాత తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ముగిసిపోవచ్చని వరుణ్ భావించినట్లు తెలిపాడు. రెండవ అవకాశం లభిస్తుందనే హామీ లేకుండా తాను ఎలా మార్పును ఎదుర్కోవలసి వచ్చిందో.. కష్టపడి పనిచేయాల్సి వచ్చిందో వివరించాడు. '2021 సంవత్సరం తర్వాత నేను నా గురించి చాలా విషయాలు మార్చుకోవాల్సి వచ్చింది. నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకోవలసి వచ్చింది. గతంలో నేను ఒక సెషన్‌లో 50 బంతులు ప్రాక్టీస్ చేసేవాడిని, తర్వాత దాన్ని రెట్టింపు చేశాను. సెలెక్టర్లు నన్ను తిరిగి పిలుస్తారో లేదో తెలియకపోవడం కష్టంగా ఉంది. మూడవ సంవత్సరం తర్వాత, అంతా అయిపోయిందని నాకు అనిపించింది. మేము ఐపీఎల్ గెలిచాము, ఆపై నాకు కాల్ వచ్చింది. దీనితో నేను చాలా సంతోషించాను అని తెలిపాడు.



## ఈసారి మరింత బలంగా టైటాన్స్

### మెరికల్లాంటి ప్లేయర్లను కొనుగోలు చేసిన గుజరాత్

ఐపీఎల్లో 2022లో ప్రవేశించిన గుజరాత్ టైటాన్స్ జట్టు.. కొద్ది కాలంలోనే తన ఆటతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆడిన తొలి సీజన్ లో నే విజేతగా నిలిచిన టైటాన్స్.. తర్వాత సీజన్లో రన్నరప్ గా నిలిచింది. ఇక గతేడాది మాత్రం ఎనిమిదో స్థానంలో నిరాశపర్చింది. తొలి రెండు సీజన్లలో అటు బ్యాట్ , ఇటు బంతితో కెప్టెన్ గా హార్దిక్ పాండ్యా జట్టును ముందుకు నడిపించాడు. గత సీజన్ లో అతను వెళ్లిపోవడంతో శుభమాన్ గిల్ సారథ్య బాధ్యతలు మోశాడు. ఇక గతేడాది మెగావేలంలో తాము ఎక్కడైతే బలహీనంగా ఉన్నామో, అక్కడ ఫోకస్ పెట్టి, మెరికల్లాంటి ప్లేయర్లను కొనుగోలు చేయడం ప్లస్ పాయింట్. పేపర్ పై చూస్తే చాలా బలంగా కనిపిస్తున్న టైటాన్స్, మైదానంలో అలాంటి ప్రదర్శన చేయాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు. గతేడాది మెగావేలం సందర్భంగా కొంతమంది కీలక ప్లేయర్లను వదిలేయక తప్పలేదు. డేవిడ్ మిల్లర్, మోహిత్ శర్మ, మహ్మద్ షమీ, నూర్ అహ్మద్ లాంటి వాళ్లను రిలీజ్ చేసి, వేలంలో జోస్ బట్లర్, కగిసో రబాడ, గ్లెన్ ఫిలిప్స్ లతో పాటు కొంతమందిని కొనుగోలు చేసింది. జట్టు బ్యాటింగ్ విషయానికొస్తే కెప్టెన్ గిల్, బట్లర్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, గ్లెన్ ఫిలిప్స్, షారూఖ్ ఖాన్ లతో పటిష్టంగానే ఉంది. ఆల్ రౌండర్ గా రషీద్,వాషింగ్టన్ సుందర్ అటు బ్యాట్ తోనూ, ఇటు బంతితోనూ సత్తా చాటగలరు. ఇక బౌలింగ్ విషయానికొస్తే భారత పేసర్లు మహ్మద్ సిరాజ్ , ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్ శర్మలతోపాటు విదేశీ ప్లేయర్లు రబాడ, గెరాల్డ్ కొయెట్జీలతో బలంగా కనిపిస్తోంది. సరైన కూర్పుతో ముందుకు వెళితే నాకౌట్ లోకి ఈజీగా వెళ్లగలుగుతుంది. వేలానిక ముందు మిల్లర్ ను రిలీజ్ చేసి టైటాన్స్ తప్పు చేసిందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మిడిలార్డర్లో తను వేగంగా పరుగులు సాధించి, ఒంటిచేత్తో మ్యాచ్ ను మలుపు తిప్పగల సామర్థ్యం అతని సొంతం. అలాంటి ప్లేయర్ ప్రస్తుతం జట్టులో లేడు. అయినప్పటికీ టాపార్డర్ లో మాత్రం బట్లర్ లాంటి విధ్వంసకర ఆటగాళ్లతో ప్రమాదకరంగా ఉంది. అతను స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే ప్రత్యర్థులకు గడ్డు కాలమే. ఏదేమైనా మరోసారి ఈ సీజన్ లో టాప్ 2లో ఉండాలని ఆ జట్టు టార్గెట్ పెట్టుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



## ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలం


### క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టిన లక్ష్య సేన్



భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్ల వైఫల్యం కొనసాగుతోంది. ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలమయ్యారు. మరోసారి టైటిల్ లేకుండానే ముగించారు. ప్రిక్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 2ను ఓడిరచి ఆశలు రేకెత్తించిన లక్ష్యసేన్.. క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టాడు. ఏకపక్షంగా సాగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 15 ర్యాంకర్ అయిన లక్ష్యసేన్ 1021, 1621 తేడాతో వరల్డ్ నెంబర్ 6.. లి షి ఫెంగ్ (చైనా) చేతిలో ఓడిపోయాడు. ఫెంగ్‌పై గెలుపోటముల్లో 73తో మెరుగైన రికార్డ్ కలిగిన లక్ష్య సేన్ ఈ సారి అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. కేవలం 17 నిమిషాల్లో తొలి గేమ్ విజయం సాధించిన ఫెంగ్.. రెండో గేమ్‌లోనూ జోరు కొనసాగించాడు. లక్ష్య పుంజుకున్నప్పటికీ చైనా ప్లేయర్ ఏ అవకాశం ఇవ్వలేదు. 37 షాట్‌ల సుదీర్ఘ ర్యాలీని గెలిచి లక్ష్య ఒక దశలో 108తో లీడిరగ్‌లో నిలిచాడు. అయితే 1414తో లక్ష్యసేన్‌ను సమం చేసిన చైనా ప్లేయర్ అదే జోరు కొనసాగించి మ్యాచ్‌ను త్వరగా ముగించాడు.గతేడాది మహిళల డబుల్స్‌లో సెమీఫైనల్ చేరి సంచలనం సృష్టించిన పుల్లెల గాయత్రి, ట్రీసా జాలీ జోడీ.. ఈ సారి క్వార్టర్స్‌లోనే వెనుదిరిగింది. గాయత్రి, ట్రీసా జోడీ 1421, 1021 తేడాతో రెండో సీడ్ షెంగ్బూ, టాన్ నింగ్ (చైనా) చేతిలో ఓటమిపాలైంది. చైనా షట్లర్ల జోరు ముందు భారత జోడీ తేలిపోయింది. వరుస గేమ్‌ల్లో గెలిచిన చైనా జోడీ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో వెటరన్ షట్లర్ పీవీ సింధు తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. 16వ ర్యాంకర్ అయిన సింధు 2119, 1321, 1321తో కిమ్ గ వున్ (కొరియా) చేతిలో ఓటమిపాలైంది.

## ఇంగ్లాండ్ సిరీస్‌లో రోహిత్ కెప్టెన్ గా కొనసాగేనా?

*ఇటీవల రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీం ఇండియా ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు భారత జట్టు జూన్‌లో మైదానంలోకి అడుగుపెడుతుంది. అది ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడేందుకు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. కానీ ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే రోహిత్ శర్మ ఈ పర్యటనలో టీం ఇండియా తరపున ఆడతాడా.. ఆ సమయంలో అతడు కెప్టెన్ గా వ్యవహరిస్తాడా లేదా ? అతని కెప్టెన్సీలో భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది కాబట్టి ఈ ప్రశ్నలన్నీ తలెత్తుతున్నాయి. ఈ పర్యటన సందర్భంగా రోహిత్ టెస్ట్‌ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఇటీల తన రిటైర్మెంట్ వార్తలను తిరస్కరించారు. ఇప్పుడు అతని కెప్టెన్సీ గురించి కూడా ఒక కీలక అప్‌డేట్ వచ్చింది. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ కెరీర్‌లో ఒక పెద్ద మలుపు తిరిగింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. రోహిత్ శర్మ మరో పెద్ద పర్యటనకు జట్టును కెప్టెన్‌గా నియమించడానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి, దాని సెలక్షన్ ప్యానెల్ సపోర్ట్ దక్కించుకున్నాడు. దీని అర్థం ఇంగ్లాండ్ పర్యటనలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం వల్ల రోహిత్ టెస్ట్ కెరీర్ కొనసాగుతుందని అర్థం అవుతుంది. 2024-25 ఆస్ట్రేలియా పర్యటనలో టీం ఇండియా 3-1 తేడాతో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ సమయంలో రోహిత్ ప్రదర్శన పై విమర్శలు వచ్చాయి. రోహిత్ సిరీస్ చివరి మ్యాచ్‌లో ఆడకూడదని నిర్ణయించుకున్నాడు. రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవడంతో ఈ సిరీస్ ముగిసిన వెంటనే అతను టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతాడని అభిమానుల్లో పుకార్లు వ్యాపించడం ప్రారంభించాయి. కొంతమంది సీనియర్లు కూడా రోహిత్ టెస్ట్ ఫార్మాట్‌ను విడిచిపెట్టాలని భావించారు. కానీ రోహిత్ తన విమర్శకులకు తగిన సమాధానం ఇస్తూ ఒక పెద్ద ప్రకటన ఇచ్చాడు. సిడ్నీ టెస్ట్ రెండో రోజు లంచ్ సమయంలో స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ రోహిత్ శర్మ మాట్లాడుతూ, 'ఇప్పుడు పరుగులు రావడం లేదు, కానీ 5 నెలల తర్వాత కూడా అవి రావని హామీ లేదు. నేను కష్టపడి పనిచేస్తాను. కానీ ఈ నిర్ణయం రిటైర్మెంట్ గురించి కాదు. బయట ల్యాప్‌టాప్, పెన్ను, కాగితం పట్టుకుని కూర్చున్న వ్యక్తులు రిటైర్మెంట్ ఎప్పుడు వస్తుందో, నేను ఏ నిర్ణయాలు తీసుకుంటారో అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సిరీస్‌లోని 3 మ్యాచ్‌లలో రోహిత్ 3, 6, 10, 2, 9 పరుగులు చేశాడు. అంటే భారత కెప్టెన్ 5 ఇన్నింగ్స్‌లలో 6.20 సగటుతో మొత్తం 31 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ సిరీస్‌లో బిసిసిఐ కొత్త కెప్టెన్‌తో వెళ్లవచ్చని ప్రచారం జరిగింది. కానీ ప్రస్తుతానికి అది జరిగేలా కనిపించడం లేదు.*



## ధోనీ కెప్టెన్సీ అద్భుతం.. ధోనీది మాస్టర్ మైండ్స్

### వెంకటేశ్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్లో అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో ఒకరు కోల్ కతా నైట్ రైడర్స్ కి చెందిన వెంకటేశ్ అయ్యర్.. గతేడాది ఐపీఎల్ టైటిల్ సాధించడంలో తను కీలకపాత్ర పోషించాడు. బ్యాట్ తో మెరుపులు మెరిపించడంతోపాటు, బౌలింగ్ లోనూ ఒక చేయి వేయగల సిసలైన ఆల్ రౌండర్ తను. అందుకే రూ.23.75 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించి కేకేఆర్ అతడిని కొనుగోలు చేసింది. రిషభ్ పంత్ (రూ.27 కోట్లు), శ్రేయస్ అయ్యర్ (రూ.26.75 కోట్లు) తర్వాత అత్యంత ఖరీదైన ప్లేయర్ గా తను నిలిచాడు. ప్రజెంట్ కేకేఆర్ కెప్టెన్ గా వెటరన్ అజింక్య రహానేను ప్రకటించినా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంకటేశ్ ను వైస్ కెప్టెన్ గా నియమించారు. ఇక గతంలో కెప్టెన్సీకి సంబంధించి చెన్నై సూపర్ కింగ్ మాజీ కెప్టెన్ ఎంఎస్ పధోనీ నుంచి 2023లో తను నేర్చుకున్న విషయాన్ని వెంకటేశ్ పంచుకున్నాడు. చెన్నైతో మ్యాచ్ ఆడుతున్నప్పుడు ఒక ఫీల్డర్ స్థానాన్ని మార్చి తనను ఔట్ చేసినట్లు వెంకటేశ్ తెలిపాడు. నిజానికి ఆ మ్యాచ్ లో 4 బంతుల్లో 9 పరుగులు చేసిన తను.. దీపక్ చాహర్ బౌలింగ్ తో తర్వాతి బంతి కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపాడు. అయితే ఇంతలో డీప్ స్క్వేర్ లెగ్ లో ఉన్న ప్లేయర్ ను మార్చి, అతడి స్థాన్నాని షార్ట్ థర్డ్ మ్యాన్ దిశగా పెట్టాడని పేర్కొన్నాడు. అది కూడా కొంచెం ఎడంగా పెట్టినట్లు గుర్తు చేసుకున్నాడు. అయితే ఆ తర్వాతి బంతికే తను నేరుగా ఆ ఫీల్డర్ చేతిలోకి బంతిని కొట్టి ఔటైనట్లు పేర్కొన్నాడు. మ్యాచ్ తర్వాత ధోనీతో ఈ విషయంపై సంప్రదింపులు జరిపానని, ధోనీ చెప్పిన విషయం విని తను షాక్ కు గురైనట్లు తెలిపాడు. అప్పటికే తన బ్యాటింగ్ పై ఒక అంచనాకు వచ్చిన ఎంఎస్ ధోనీ.. ఫీల్డింగ్ లో మార్పులు చేసినట్లు మ్యాచ్ ముగిసిన అనంతరం తనతో చెప్పినట్లు వెంకటేశ్ పేర్కొన్నాడు. తను బంతిని కొడుతున్న విధానం, యాంగిల్ ను చూసి, ఫీల్డర్ ను అక్కడ మోహరించినట్లు వెల్లడిరచాడు. అప్పటికే ఈ విషయాన్ని పదే పదే రీప్లేలో కెమెరాల్లో ప్రసారం అవుతుందని గుర్తు చేసుకున్నాడు. మొత్తానికి బ్యాటర్ల బలానికి అనుగుణంగా ఫీల్డర్లను పెట్టి, ధోనీ పై చేయి సాధించినట్లు వెంకటేశ్ పేర్కొన్నాడు. ఇక ఐపీఎల్ ఈనెల 22 నుంచి ప్రారంభం అవుతుండగా, తొలి మ్యాచ్ లో డిఫెండిరగ్ చాంపియన్ గా కేకేఆర్ బరిలోకి దిగుతోంది. ఈడెన్ గార్డెన్స్ లో జరిగే ఈ మ్యాచ్ లో మూడుసార్లు ఫైనలిస్టు.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. తర్వాతి రోజు హైదరాబాద్ కు చెందిన ఫ్రాంచైజీ సన్ రైజర్స్ హైదరాబాద్ బరిలోకి దిగనుంది. ఉప్పల్ మైదానంలో జరిగే ఈ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ తో సన్ రైజర్స్ తలపడనున్నారు. అలాగే అదే రోజు చెన్నై తో ముంబై ఇండియన్స్ అమీతుమీ తేల్చుకోనుంది.

## సూర్యకుమార్‌కు ముంబయి జట్టు పగ్గాలు?

### పాండ్య, బుమ్రా గైర్హాజరీతో నిర్ణయం



2025 ఐపీఎల్?కు రంగం సిద్ధమైంది. మరో వారం రోజుల్లో టోర్నమెంట్? ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్?కతా ఆర్సీబీ మ్యాచ్?తో ఈ ఎడిషన్?కు తెర లేవనుంది. ఈ క్రమంలో ఈసారి ఏయే జట్టుకు ఎవరు కెప్టెన్?గా వ్యవహరించనున్నారో క్లారిటీ వచ్చేసింది. అయితే మోస్ట్? సక్సెస్?ఫుల్ ముంబయి ఇండియన్స్? జట్టు కెప్టెన్సీలో మాత్రం మార్పు జరిగే ఛాన్స్ ఉంది! ఎందుకంటే? ఈ ఎడిషన్?లో ముంబయి మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్?తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్?కు చెన్నై చెపాక్ స్టేడియం వేదిక కానుంది. అయితే ఈ మ్యాచ్?లో ముంబయి జట్టుకు రెగ్యులర్ సారథి హార్దిక్ పాండ్య కాకుండా స్టార్ ప్లేయర్? సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్?గా వ్యవహరించే ఛాన్స్ ఉంది. ఆ మ్యాచ్?కు పాండ్య దూరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.2024 ఎడిషన్?లో ముంబయి మూడుసార్లు స్లో ఓవర్ రేట్?కు గురైంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం సింగిల్ సీజన్?లో ఓ జట్టు మూడు లేదా అంతకంటే ఎక్కువ సార్లు స్లో ఓవర్ రేట్?కు గురైతే, ఆ టీమ్ కెప్టెన్?కు రూ.30 లక్షల జరిమానా, ఒక మ్యాచ్? నిషేధం పడుతుంది. ఈ క్రమంలో గత సీజన్? లీగ్ దశలోనే హార్దిక్ సస్పెన్షన్?కు గురయ్యాడు. అయితే ఆ సీజన్?లో ముంబయి క్వాలిఫైయర్?కు అర్హత సాధించకపోవడం వల్ల, హార్దిక్?పై సస్పెన్షన్ కొనసాగుతూ వచ్చింది. ఇలా ఐపీఎల్? నిబంధనలతో పాండ్యకు షాక్ తగిలినట్లైంది! దీంతో తాజా ఎడిషన్?లో తొలి మ్యాచ్?కు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిరది. ఇక వైస్?కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా కూడా గాయం కారణంగా తొలి రౌండ్ మ్యాచ్?లకు దూరం కానున్నాడు. దీంతో పాండ్య, బుమ్రా గైర్హాజరీలో సూర్య కెప్టెన్?గా జట్టును నడిపించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు జట్టులో మోస్ట్ సక్సెస్?ఫుల్ కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నప్పటికీ, అకడు సారథ్యం బాధ్యతలు తీసుకోకపోవచ్చు. అందుకే మేనేజ్?మెంట్? కూడా సూర్యకే తాత్కాలిక బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉంది. ఇక మిగిలిన సీజన్? మొత్తానికి హార్దిక్ మళ్లీ కెప్టెన్?గా వ్యవహరిస్తాడు.

**ముంబయి జట్టు ఐపీఎల్ 2025:**

రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, నమన్ ధీర్, రాబిన్ మింజ్, కరణ్ శర్మ, దీపక్ చాహర్, ర్యాన్ రికెల్టన్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రీస్ టోప్లీ, శ్రీజిత్, రాజ్ అంగద్ బావా, బెవాన్ జాకబ్స్, వెంకట పెన్మెట్సా, అర్జున్ తెండూల్కర్, లిజాడ్ విలియమ్స్, వింగేష్ పుత్తూరు, ముజీబ్ అర్ రహ్మాన్

16.03.2025 ఆదివారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక


# కన్నప్ప స్వగ్రామంలోని శివాలయాన్ని సందర్శించిన హీరో విష్ణు మంచు



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న విడుదల చేయబోతున్నారు. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు రిలీజ్ చేసిన రెండు టీజర్‌లు, పాటలు సినిమా మీద అంచనాల్ని పెంచేసాయి. కన్నప్ప రిలీజ్ అయ్యేలోపు ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటానని విష్ణు మంచు చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా విష్ణు మంచు భక్త కన్నప్ప సొంతూరికి వెళ్లారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండలంలోని ఊటుకూరు గ్రామానికి వెళ్లారు. గ్రామస్థులు, ఆలయ సిబ్బంది విష్ణు మంచుకి, కన్నప్ప టీంకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ కన్నప్ప స్వగృహాన్ని సందర్శించారు. అక్కడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాన్ని అభివృద్ధి చేస్తానని కూడా విష్ణు మంచు హామీ ఇచ్చారు.



# సమంత నిర్మాణం 'శుభం'

ప్రముఖ నటి సమంత ప్రస్తుతం నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. సమంత సొంత నిర్మాణ సంస్థ 'త్రలాలా మూవింగ్ పిక్చర్స్' ఆధ్వర్యంలో తొలి ప్రాజెక్ట్ 'శుభం' చిత్రీకరణ విజయవంతంగా పూర్తయిది. ఇక త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కామెడీ ఎంటర్టైన్మెంట్‌తో పాటు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా ఈ చిత్రం ఉండనుందని సమాచారం. వసంత్ మరిగంటి రాసిన ఈ కథను సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కిస్తున్నారు. హర్షిత్ మల్గిరెడ్డి, శ్రియ కొంథం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రావణి వంటి వారిని సినిమా బండి చిత్రంతో ప్రవీణ్ కండ్రేగుల పరిశ్రమకు పరిచయం చేసిన సంగతి తెలిసిందే. త్రాలాల బ్యానర్ మీద ఈ సినిమాను మొదటి ప్రాజెక్ట్‌గా ఎందుకు ఎంచుకున్నామో త్వరలోనే అందరికీ తెలుస్తుందని సమంత అన్నారు. ఈ చిత్రంలో సి.మల్గిరెడ్డి, శ్రియ కొంథం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్,శ్రావణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. శుభం చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా మృదుల్ సుజిత్ సేన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా రామ్ చరణ్ తేజ్, ఎడిటర్‌గా ధర్మేంద్ర కాకర్లాడ్ వంటి వారు పని చేస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్లు త్వరలోనే రానున్నాయి.



# రాబిన్ హుడ్ నుంచి డేవిడ్ వార్నర్ ఫస్ట్ లుక్ రిలీజ్

వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధంగా ఉంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్. ఈ చిత్రంలో ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఒక ప్రత్యేక అతిధి పాత్రలో నటించారు. ఈ చిత్రం నుండి అతని ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. డేవిడ్ వార్నర్ షార్ట్ హెయిర్ కట్ లో ట్రెండీ దుస్తులు ధరించి పోస్టర్ లో ఫుల్ స్వాగ్ తో ఆకట్టుకున్నారు. అతని చిరునవ్వు, కూల్ ఎక్స్ ప్రెషన్ ఎట్రాక్టివ్ గా వున్నాయి. స్పాట్లైట్ అతని మెరిసే ముఖాన్ని హైలైట్ చేస్తుంది. రాబిన్ హుడ్ లో వార్నర్ పాత్ర అతిధి పాత్ర అయినప్పటికీ, అతని ప్రపంచ ప్రజాదరణ, మ్యాసీవ్ సోషల్ మీడియా ఫాలోయింగ్ అతని ప్రజెన్స్ గ్రేట్ ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రంతో అతని అసోషియేషన్ భారీ సంఖ్యలో ప్రేక్షకులను అలరించనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందించారు. కోటి ఎడిటర్‌గా, రాం కుమార్ ఆర్ట్ డైరెక్షన్ నిర్వర్తిస్తున్నారు.



# అరువు గొంతు కాదు అసలు గొంతే!

ముంబై బ్యూటీ పూజాహెగ్డే మళ్లీ బౌన్స్ బ్యాక్ అయ్యే పనిలో ఉన్న సంగతి తెలిసిందే. సౌత్ లో మళ్లీ అవకాశాలతో బిజీ అవుతోంది. కోలీవుడ్ , టాలీవుడ్ లో అవకాశాలు అందుకుంటోంది. ప్రస్తుతం సూర్యతో `రెట్రో`, విజయ్ 69వ చిత్రం `జన నాయగన్`, `కాంచన-4`లో నటిస్తోంది. అలాగూ `కూలీ` చిత్రంలో ఐటం భామగాను అలరించబోతుంది. ఇవన్నీ సక్సెస్ అయితే పూజాహెగ్డేకి తిరుగుండదు. మళ్లీ మునుపటిలా బిజీ అయిపోతుంది. సక్సెస్ కోసం అమ్మడు చేతిలో ఉన్న ఏ ఒక్క అవకాశం వదులు కోవడం లేదు. నిరంతర శ్రమ జీవిగా మారుతుంది. ఇంత వరకూ డబ్బింగ్ విషయంలో ఇతర ఆర్టిస్టులపై ఆధారపడిన అమ్మడు తొలిసారి సొంత గాత్రం వినిపించడానికి రెడీ అవుతోంది. `రెట్రో` సినిమా కోసం తానే స్వయంగా డబ్బింగ్ చెబుతుందిట. దీనిలో భాగంగా అమ్మడు ట్రైనర్ సమక్షంలో తమిళ్ నేర్చుకుంటుంది. ఇతర సినిమా షూటింగ్ లలో పాల్గొంటూనే ఖాళీ సమయంలో తమిళ్ ప్రాక్టీస్ పై దృష్టి పెడుతుంది. ట్రైనింగ్ సహా భాషపై పట్టు రాగానే పూజాహెగ్డే డబ్బింగ్ పనులు మొదలు పెడుతుందని సమాచారం. `రెట్రో` కి డబ్బింగ్ సెట్ అయితే గనుక లైన్ లో ఉన్న మిగతా చిత్రాలకు తానే డబ్బింగ్ చెప్పే అవకాశాలున్నాయి. డబ్బింగ్ చెప్పడం పై పూజాహెగ్డే సంతోషాన్ని వ్యక్తం చేసింది. తమిళ్ లోనే కాకుండా ఇతర భాషల చిత్రాల్లో కూడా తానే స్వయంగా డబ్బింగ్ చెబుతానని తెలిపింది. కీర్తి సురేష్, రష్మికా మందన్నా లాంటి వారు సొంతంగా డబ్బింగ్ చెప్పకోవడం ప్రొఫెషనల్ గా వాళ్లకు ఎంతో కలిసొచ్చింది. వాళ్ల పాత్రలకు వాళ్లే డబ్బింగ్ చెప్పడంతో తెరపై పాత్రలు పండటానికి ఎంతో ఆస్కారం ఉంటుంది. ఆ విషయంలో పూజాహెగ్డే కాస్త ఆలస్యం చేసింది.



# 'మోగ్లీ 2025' బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్



తన తొలి చిత్రం బబుల్ గమ్‌లో తన అద్భుతమైన నటనతో అలరించిన యంగ్ హీరో రోషన్ కనకాల ప్రస్తుతం 'మోగ్లీ 2025'లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ 'కలర్ ఫోటో' డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ గత నెలలో ప్రారంభమైంది. ఈ రోజు రోషన్ కనకాల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిర్మాతలు ఒక అద్భుతమైన కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇంటెన్స్ లుక్, మెడ గొలుసులా వేలాడుతున్న గద, చేతి చుట్టూ చుట్టబడిన వస్త్రం, అతని పాత్ర యొక్క వ్యక్తిత్వాన్ని ఎలివేట్ చేస్తుంది. మోగ్లీ 2025 లో అతని పాత్ర యొక్క యాక్షన్‌ప్యాక్డ్ స్వభావాన్ని సూచిస్తోంది. సినిమా గ్లింప్స్ రోషన్‌ను హైఆక్టేన్ యాక్షన్ అవతార్‌లో చూపించింది. ఈ చిత్రంతో సాక్షి సాగర్ మడోల్కర్ హీరోయిన్ గా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. కిరణ్ మామిడి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తుండగా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫర్ చేస్తున్నారు. స్క్రీన్‌ప్లేను రామ మారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు.

# తెల్లని చీరలో అనసూయ స్టన్నింగ్ లుక్స్!

టెలివిజన్ స్క్రీన్‌పై గ్లామర్ తో టాలెంట్‌తో స్పెషల్ క్రేజ్ అందుకున్న అనసూయ భరద్వాజ్ తాజాగా సోషల్ మీడియాను తన అందంతో షేక్ చేస్తోంది. యాంకర్‌గా కెరీర్‌ను ప్రారంభించి, సిల్వర్ స్క్రీన్‌పై కూడా తనదైన ముద్ర వేసిన ఈ స్టార్ బ్యూటీ, ప్రతి అప్‌డేట్‌తో అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఫోటోషూట్ మరింత వైరల్‌గా మారింది. తెల్లని చీరలో ఆమె చూపిన హావభావాలు అద్భుతంగా ఉన్నాయని చెప్పాలి. ఈ ఫోటోల్లో అనసూయ సంప్రదాయ హోదాను మోడ్రన్ టచ్‌తో ప్రదర్శించింది. తెల్లని చీరకు మ్యాచింగ్ బ్లాక్ బ్లౌజ్ ధరించి, డిజైనర్ నగలతో తన లుక్‌ను ప్రత్యేకంగా మలుచుకుంది. కురులను వదులుగా ఒదిలిపెట్టి, స్టైలిష్ ఇయర్ రింగ్స్‌తో తన గ్లామర్‌ను ఇంకాస్త పెంచేసింది. హోలి ఫెస్టివల్ కాన్సెప్ట్‌తో షేర్ చేసిన ఈ ఫోటోలకు నెటిజన్లు విపరీతమైన రెస్పాన్స్ ఇస్తున్నారు. సాధారణంగా అనసూయ ఇలాంటి డిఫరెంట్ స్టైల్ షూట్స్‌కు ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇస్తుంది. ప్రత్యేకించి ఆమె మోడర్న్ వేర్‌తో పాటు ట్రెడిషనల్ లుక్‌లో కూడా అద్భుతంగా మెరిసిపోతుంది. ఈ సారి స్పెషల్ డిజైన్‌తో ఉన్న చీరను ఎంచుకోవడం విశేషం. ఫ్యాషన్ ప్రపంచానికి సంబంధించిన తన ఆసక్తిని ఈ ఫోటోల్లో స్పష్టంగా చూపించింది. ఈ ఫోటోషూట్ అనసూయ స్టైల్ క్వీన్‌గా మారిపోయిందనే టాక్ తెచ్చిపెట్టింది.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505,
Rangareddy District/Hyderabad City, Telangana. E-mail: prabhathasuryudunewsdesk@gmail.com RNI: TELTEL12215